# విద్యార్థి వెలుగు

Volume III-Issue VIII

August 2020



# సోదర భావం

అతిథి సంపాదకీయం



ఆగస్ట్ 15! కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు యావత్ భారతదేశం పండుగ జరుపుకునే రోజు. మన దేశానికి బ్రిటీష్ బానిస సంకెళ్ళనుండి స్వాతంత్ర్యం వచ్చిన రోజు. ఈ రోజంటే ప్రతి ఒక్కరి మదిలో చెప్పలేనంత ఉద్వేగం. స్వాతంత్ర దినోత్సవం తెచ్చే ఆనందం అంతా ఇంతా కాదు, ఆ అనుభూతే వేరు. ఈ రోజు దేశం అనుభవించిన బానిసత్వాన్ని తొలగించటానికి ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకొంటాం. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రస్తుత నాయకులు చేసే ప్రసంగం కోసం ఎదురు చూస్తాం. సైనిక బలగాల మార్చ్‌ఫాస్ట్, విన్యాసాలు చూసి పులకించిపోతాం. ఇవన్నీ మనలో దేశంపట్ల ప్రేమను, దేశభక్తిని పురికొల్పుతాయి. మనమంతా భారతీయులం అనే సోదరభావం పెంపొందిస్తాయి. మనమంతా గౌరవం, సామర్థ్యం కలిగిన భారతదేశ పౌరులమని గర్విస్తాం. ఇదంతా నాణానికి ఒక పార్శ్వం.

అయితే గంటలు గడిచేకొద్దీ రొటీన్‌లైఫ్‌లోకి అడుగు పెడుతున్నప్పుడు మన స్వాతంత్ర్యాన్ని ఎవరో హరించి వేస్తున్న భావన కలగడం నాణానికి మరో పార్శ్వం. నిజానికి స్వాతంత్ర్యం దేశానికి మాత్రమే చెందింది కాదు. ఆ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వ్యక్తి నిజ జీవితంలో కలిగి ఉండకపోతే అది నిజమైన స్వాతంత్ర్యం కాదు. అందుకే "ఒక వ్యక్తి మెరుగవ్వడానికి ఉపయోగపడేదే స్వేచ్ఛ" అంటారు ఫ్రెంచ్ రచయిత ఆల్బర్ట్ కామస్. అయితే స్వేచ్ఛవున్నా వ్యక్తులు తమ పాత భావజాలాలు, మూఢనమ్మకాలు, బలహీనతలు, దురాశలనే బంధకాల నుండి బయటకు రాలేకపోతే మంచిగా జీవించలేరు. ఉదాహరణకు ఒక ఖైదీ జైలుశిక్ష అనుభవించిన తర్వాత కూడా మనస్సు మారకపోతే, విడుదల వలన ప్రయోజనం ఉండదు. ఇదివరకు దేనిచేత చెరపట్టబడి చెడ్డపనులు చేసాడో, సమాజానికి తీవ్రవిఘాతం కలిగించాడో తిరిగి అదే మనస్తత్వంతో యధేచ్ఛగా మునుపటివాటిని చేయడానికి తన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఉపయోగిస్తాడు. తోటివారితో సఖ్యతగా ఉండకపోగా ఇతరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆటంకాలు కలిగించి మరలా జైలుకు వెళ్ళే ఆస్కారముంది. కాబట్టి వ్యక్తి జీవితంలో నిజమైన స్వాతంత్ర్యం పొందకుండా దేశ స్వాతంత్ర్యాన్ని బట్టి సంతోషంగా ఉండగలడా?

అందుకే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వాలు ఖైదీలలో వచ్చిన పరివర్తనను బట్టి, శిక్షాకాలం కంటే ముందుగా వారిని విడుదల చేస్తుంటాయి. ఇది ఎంతో శుభపరిణామం. అయితే ఏదో ఒక్క విషయంలో పరివర్తన చూపి విడుదల పొందిన వ్యక్తులు మిగిలిన అన్ని విషయాలలో మంచి చెడులను వివేచించి, మంచి చేయడానికి తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను చక్కగా ఉపయోగించుకుంటారా అంటే అనుమానమే! సమాజంలో ఏ గొడవో కలిగినప్పుడు, ఇంతకు ముందు వారు చేసిన నేరాన్ని బట్టి ముందు జాగ్రత్తగా వారిని బైండోవర్ చేయరనే పూచి ఉందా? ఉండొచ్చు, లేకపోవచ్చు. అయితే మరి మనిషికి నిజమైన స్వాతంత్ర్యం ఎక్కడ? స్వాతంత్ర్యానికి అర్థం ఏమిటి? దీనికి సమాధానం ఎక్కడ లభిస్తుంది? వీటి గురించి తెలుసుకోవడానికి బైబిల్‌ను పరిశీలిద్దాం!

బైబిల్లో ఒనేసిము అనే దాసుడు తన యజమానుడైన ఫిలేమోను దగ్గర నుండి పారిపోయాడు. ఆ తరువాత అతడు రోమా జైల్లో ఉన్న పౌలుకు తటస్థపడ్డాడు. పౌలు అతడిని చేరదీసి దేవుని గురించి సువార్త చెప్పాడు. అలా ఒనేసీము తన మనస్సు మార్చుకొని క్రీస్తునందు విశ్వాసి అయ్యాడు. ఇప్పుడు పరివర్తన చెందిన ఒనేసిమును చూసి పౌలు అతడిని ఫిలేమోను దగ్గరకు తిరిగి పంపిస్తూ ఒక లేఖ రాసాడు. ఆ లేఖలో "అతడిక మీదట దాసుడుగా ఉండక దాసుని కంటె ఎక్కువవాడుగాను, ప్రియ సహోదరుడుగాను, విశేషముగా నాకును, శరీర విషయమును ప్రభువు విషయమును మరి విశేషముగా నీకును, ప్రియ సహోదరుడుగాను, నీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకే కాబోలు అతడు కొద్దికాలము నిన్ను ఎడబాసియుండెను" (ఫిలే 1:15,16) అని చెప్పాడు. "అతడు మునుపు నీకు నిష్ప్రయోజనమైనవాడే గాని, ఇప్పుడు నీకును నాకును ప్రయోజనకరమైన వాడాయెను. నా ప్రాణం వంటివాడైనా అతనిని నీ యొద్దకు తిరిగి పంపిస్తున్నాను" (ఫిలే 1:11,12) అని పౌలు అంతటివాడే పేర్కొంటే, ఫిలేమోను అతనిని సహోదరుడుగా అక్కున చేర్చుకోడా? తప్పక చేర్చుకుంటాడు అనే నమ్మకం 4వ వచనం బట్టి అర్థమవుతుంది.

ఒనేసిములో నిజమైన మార్పు కనిపించబట్టే అతడిని చేర్చుకోమని పౌలు ఫిలేమోనును వేడుకొన్నాడు. అలాగే దేవుని ప్రేమను రుచించిన ఫిలేమోను తన దగ్గరకు తిరిగి వస్తున్న ఒనేసిమును క్షమించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించి, సోదరుడిగా స్వీకరించడానికి కారణం ఈ వాక్యాల ద్వారా అర్థం చేసుకోవచ్చు. "... ప్రభువుయొక్క ఆత్మ యెక్కడ నుండునో అక్కడ స్వాతంత్యము నుండును" (2 కొరింథీ 3:17) మరియు "... దాసుడని స్వతంత్రుడని లేదు, ... యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు" (గలతీ 3:28). కేవలం ప్రభువు ఆత్మే వారిని స్వతంత్రులుగా చేసింది.

అలాగే సాతాను కలిగించే భ్రమలో దేవునికి దూరంగా పారిపోతున్న మనలను కూడా ఆయనతో సదాకాలం అన్యోన్య సహవాసం, తోటివారితో సోదరభావం, సఖ్యత కలిగి ఉండడానికి రక్షించుకొన్నాడు. మంచిచెడులు వివేచించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను చెడుకు ఉపయోగించకుండా దేవునికిని, సమాజానికి ప్రయోజకులంగా ఉండాలని యేసుక్రీస్తు మన పాపాలను హృదయపూర్వకంగా క్షమించి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించాడు (మీకా 7:19, హెబ్రీ 8:12, యోహా 8:36). క్రీస్తు సువార్త ఒనేసీముకు స్వాతంత్ర్యం ఇచ్చింది, ఫిలేమోను ఒనేసీముల మధ్య భేదాలు తొలగించి సోదరభావం తెచ్చింది. అదే సువార్త నమ్ముతున్న మనం క్రీస్తులో స్వాతంత్ర్యం కలిగి జీవిస్తున్నామా? ఇతరులతో సోదరభావం కలిగి మెలుగుతున్నామా? లేక హెచ్చుతగ్గులు వదులుకోలేక పాపస్వభావంతో సతమతమవుతున్నామా? క్రీస్తునందు సోదరభావంతో మెలుగుతూ ఆయన ప్రసాదించే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గురించి సకల జనులకు ప్రకటిద్దాం.

– కె. జాన్ భూషణం

AUGUST 2020
VIDYARTHI VELUGU
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక

| | |
|---|---|
| దేవునితో అనుసంధానం | 4 |
| Our brief testimony | 6 |
| Evangelism | 7 |
| Holy Scriptures | 11 |
| ఎఫ్రాయిము | 20 |
| మహాత్మ గాంధీని ప్రభావితం చేసిన పవిత్ర గ్రంథం | 22 |
| తిరిగిరాని కాలం | 31 |
| సమయపాలనలో సమతుల్యత | 35 |
| ఎందుకు? | 39 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

## VV & LITERATURE Account Details


Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

**Note:** This account is only for VV & Literature purchases

Themes for

**Sep'20 : First Love** – తొలి ప్రేమ
**Oct'20 : Revisiting Great commission**

**Note:** Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com



ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు

## విజ్ఞప్తి

మీ

ఇ.యు, ఇ.జి.యఫ్

స్తుతి మరియు ప్రార్థనాంశాలు

అలాగే

రచనపై ఆసక్తి

కలిగిన వారు తమ

వ్యాసములు, కథలు, కవితలు


ప్రతి నెల 15వ తారీఖు లోపల

editorvv2018@gmail.com కు

పంపించగలరు

– ఎడిటోరియల్ బోర్డ్ –
యు.ఇ.యస్.ఐ – టి.యస్

ప్రత్యేకం



# దేవునితో అనుసంధానం

"ఏరా రమేష్ ఏలా ఉన్నావు? లాక్‌డౌన్‌లో బాగా ఎంజాయ్ చేస్తున్నట్టు ఉన్నావు?"

"లేదు డాడి చాలా బోరుగా ఉంది. మనం గాలిపటం ఎగుర వేద్దామా!"

"సరే, చాలా రోజులకు మళ్ళీ నా చిన్ననాటి ఆటతో సరదా చేద్దాం పద. అవునూ, నీవు కూడా అలా ఎగరాలి అని అనుకొంటున్నావా?"

"లేదు డాడి, అయినా మీరు ఎప్పుడు స్వేచ్ఛ ఇచ్చారని. స్వేచ్ఛ అనే పదానికి మీకు అర్థం ఎప్పుడు తెలుస్తుందో ఏమో" అంటూ దారం గట్టిగా లాగాడు రమేష్.

"నీ చేతిలోని దారంతో ఏమి చేస్తున్నావు?"

"గాలిపటం ఎగరటానికి సహాయం చేస్తున్నాను."

"ఒకసారి దారం వదిలెయ్యి రమేష్."

"మీకేమైనా పిచ్చా డాడి, నా ప్రియమైన గాలిపటం క్రాష్ అవుతుంది."

"ఒకవేళ అదే మిమ్మల్ని నేను వదిలివేస్తే?"

"అయ్యో ఆక్షణం నేను భరించలేను" అంటూ ఆలోచనలో పడ్డాడు రమేష్.

"ఈ అన్‌లాక్ టైమ్‌లో నాకు స్వేచ్ఛవున్నా ఎందుకు బయటకు వెళ్ళడంలేదు. డబ్ల్యుహెచ్ఓ చెప్పింది నా



"రమేష్, దేవుడు మనకు సరిహద్దులను కాదు గాని జీవిత ప్రమాణాలను నియమించాడు. నీ చేతిలో గాలిపటం ఎంత క్షేమకరమో అంతకంటే దేవుని చేతిలో మనకు సంతోషం, సంతృప్తి, ఆరోగ్యం, నెమ్మది మరియు క్షేమం కలుగుతుంది. మన సరిహద్దులు మనం గుర్తించగలిగితే ఎంతో స్వేచ్ఛగా జీవించగలం.

కుమ్మరి చేతిలో మట్టి, చిత్రకారుని చేతిలో కుంచె వారినుండి వేరైపోతే అవి ఎందుకు ఉపయోగపడవు గదా! అలాగే దేవుని అధికారానికి లోబడకపోతే మనం కూడా సమాజానికి ఉపయోగపడేవారిగా ఉండలేము."

"అవును, ఇది కొంచం కష్టమే అయినా ప్రయత్నిస్తానులే డాడి."

గాలిపటం ఆకాశాన్ని తాకుతున్నట్లు ఆనందంలో మునిగిపోయాడు రమేష్. ఇంతలో 'హలో అన్న' అంటూ రాకేష్ నుండి ఫోన్ మ్రోగింది.

"ఆ తమ్ముడు ఎలా ఉన్నావు?"

"బాగున్నానన్న. ఈ రోజు మౌనధ్యాన సమయంలో అపొ.కా 16:6 లో దేవుని వాక్యాన్ని చెప్పనీయకుండా పరిశుద్ధాత్మ ఆటంకం కలిగించడం నాకు అర్థం కాలేదన్న."

"చూడు తమ్ముడూ! దేవుడు నడిపించే ఊరిలో, కాలేజిలో మనం ఉంటూ దేవుని పరిచర్య చేయడం వలన దేవుని రాజ్యవ్యాప్తి జరుగుతుంది. దానికి ప్రతిఫలం దొరుకుతుంది."

ఇంతలో రమేష్ ఏడుస్తూ "నా గాలిపటం క్రాష్ అయ్యింది. అది నా మాట వినలేదు."

"అవునా! దేవుని చిత్తంలో జీవించడమే మనకు సురక్షితమైన ప్రదేశం. కయీను, హేబెలు, పేతురు మరియు గారడీ వాడైన సీమోను వేరు వేరు దృక్పదాలతో దేవునితో అనుసంధానం అయ్యారు. వాటి పర్యవసానాలు వేరుగా ఉన్నాయి. దేవునితో అనుసంధానం, అంటుకట్టబడి ఉండడం వలన ఆయన ఉన్నతమైన ప్రణాళికలు మన జీవితంలో నెరవేరుతాయి.

"సరే డాడి, నా తప్పు తెలుసుకున్నాను. నేను ఎప్పుడు దేవుని మీద ఆధారపడుతూ జీవిస్తాను" అంటూ కన్నీళ్ళు తుడుచూకొంటూ డాడితో పాటు ఇంటిలోకి వెళ్ళాడు రమేష్.

క్షేమం గురించే కదా! అందుకేనేమో ప్రేమతో ఏదేనులో ఆదాము హవ్వలకు హద్దులతో కూడిన స్వేచ్ఛ ఇచ్చాడు. అయినా నా ఇష్టమే లేకపోతే నా జీవితం ఎలా అవుతుంది. ఇదే నాకు నచ్చని భయంకర నిజం డాడీ."

"రమేష్, ఒక్కసారి ఆలోచించు దేవుని మాట వినకపోవడం వలననే కదా వారు ఒత్తిడి, ఉద్రిక్తతలోనికి వెళ్ళారు."

"అంటే డాడి, మన కుటుంబ ప్రార్థనలో సామె 7:1-5 లో దేవుని వాక్యం కాపాడుతుంది, బ్రతికిస్తుందని నాకనిపిస్తుంది. అవునూ, ఆ విషయాలు గుర్తుకొస్తున్నాయి."

**– రాజకుమారి, హైదరాబాద్**

# Our brief TESTIMONY

Praise God for His faithfulness in our lives during this COVID-19 pandemic.

I (Appalaraj) was tested positive for COVID-19 on 20th of June. I had tense moments, not because of the suffering due to the disease but due to social stigma. I felt a sense of guilt for troubling my own family and the neighbourhood. I got my children and my wife Sujatha tested for the infection. It was a painful process for the children to undergo the tests. We were very much down and had to practise social distancing even in the house. After being home quarantined, the very next day was a Sunday. Sujatha and I had an emotional but wonderful time in church. We experienced a special closeness with God the Father, who healed us and brought us back to normal. I was happy that God, in His mercy, spared our children from all the suffering that I went through due to the infection. I suffered from high fever for 4 days with severe throat infection. We did not suspect that it would be Corona, but I tested positive. However, I recovered in due time.

As soon as I recovered, the children tested positive, but Sujatha tested negative and so was the maid. I praised God for the result as it was confined only to our family. When we informed our community, they were very sympathetic towards us. Probably this was because of Sujatha is a doctor and is serving the patients of this pandemic. To our surprise, one of our neighbours, whom we don't know, provided food for us for 10 days. It was like manna from heaven. It was such a comfort and encouragement in such a difficult situation. Other essential commodities were provided by the building association. We informed a few brothers and sisters in the church, EGF members and our extended family. They prayed for us fervently and followed up on our welfare, for which we will always be grateful. We are greatly encouraged by their gesture.

I (Sujatha) being a doctor, could not sleep on 20th June till I committed my husband and the children into God's hands. I was reminded of the verse in the Bible, which says, 'Trust in the Lord and lean not on your own understanding.' I was managing the fever not knowing that it was Corona. But when he tested positive, I was worried how things would turn out. Had the fever continued, my husband should have been admitted to hospital. But by God's grace, his fever came back to normal. Except for fever for a few hours, the children were asymptomatic, for which we are so thankful to God. I still wonder why God allowed COVID-19 in our family. But God gave me an opportunity to donate plasma to some critical patients. I am also able to interact and counsel some of our brethren suffering from symptoms of COVID-19. Please pray that God may use us even more during these uncertain times and the Pandemic. All glory to God.

**- Appalaraj and Sujatha**





# Evangelism

- **Medikonda Krishnaiah**
Former Staff worker, UESI
and Founder-Director, Partnership India.

*(... continued from the previous issue)*

## F.Qualities of an Evangelist

God’s primary means in evangelism is man and not methods. The best model Evangelist is the Lord Jesus Christ. He showed us the best model of life and relationships as an Evangelist sent from God. Jesus had a clear goal and purpose in His life and His ministry. Jesus had roots and based on the roots He got fruit in the ministry. Paul, who imitated Christ so closely with walking had fruit in his evangelism. The following will help us to learn from them:

| **Roots of Jesus**<br>**John 3:34, 17:4** | **Roots of Paul**<br>**Philippians 3: 8 – 14, Colossians 1:28** |
|---|---|
| 1. Doing the will of the Father.<br>2. Completing the work entrusted to Him.<br>3. Providing salvation for mankind.<br>4. Glorifying the Father. | 1. Forgetting the past.<br>2. Knowing Christ - Growing in Christ by looking unto Jesus.<br>3. Preaching the gospel of Christ.<br>4. Building people and presenting them perfect in Christ.<br>5. Building the Church. |


In the light of the above we need to examine the present-day preachers who are involved in evangelism. Many preachers are interested for the fruit without having the roots. How many of preachers who are involved in evangelism have close relationship with the Lord by deepening their roots for their lives and the ministry? The following qualities will help us to deepen our roots in evangelism.

1. Assurance of salvation - a blind man who was healed by the Lord - John 9
2. Love for God and close walk with God - 2 Cor 5:14
3. Concern and passion for perishing people - Rom 9:1 - 3
4. Faith in the working power of God - Nehemaiah 1: 1-11; 2 Chron 20
5. Good testimony and exemplary life - Paul's life and the ministry in Thessalonica 1 Thess 1: 4 -10, 2:1-12.
6. Prayerful attitude and dependence on God - Acts 9:10 - 18
7. Fullness of the Holy Spirit and His leading to meet and work with people - Acts 8:26 - 30
8. Knowledge about the people to be evangelized and knowledge of the scriptures - Acs 17:22 - 34
9. Patience, gentleness with careful listening, Humility and adaptability - 1Thess 2:7 - 12
10. Being alert and eager to utilize every opportunity to lead people to the Lord - Acts 10:8 - 48

## G. Evangelism in the Field

IFES Former General Secretary Lindsay Brown gave the following Diagram for evangelism. From this we find three levels of evangelism. These are followed among students in Telugu states and all over India. According to his observation many IFES movements are following the same. We need to thank God for guiding to follow these three levels of Evangelism. Among these three, life style personal evangelism should be given priority. But other two approaches are integral part of evangelism. Let's briefly see each one:

**1.The meetings approach:** Can be understood through evangelistic retreats and evangelistic camps. We should not be satisfied only with the meetings. In fact in these programs, we conduct small group discussions and 2/2 fellowships which will help to clarify to the students, the messages they hear in doctrinal and devotional messages. The small group discussion and 2/2 fellowships are very important in these programs.




**2.Small group Bible studies:** Apart from evangelistic camps and retreats we also conduct regular weekly evangelistic Bible studies.

Generally, we used to have Bible studies in campus hostels, students' rooms and graduate homes. But, as the trend was changing the hostels in the college campuses were not allowed in most of the places. Therefore, we started conducting Bible studies in students' rooms and graduate homes. Now, after this lockdown we need to develop a relevant approach like online Bible study, conference calls etc. we need to wait and see weather we can continue for physical meeting of small group Bible studies or not?

**3.Life style and personal evangelism:** This is very effective in reaching students and building them as disciples and leaders for God. We can see the best examples of Jesus Christ personally working with Samaritan women and Nicodemus. Paul's personal work also can be seen with Timothy, Epaphra and others. In our UESI context we have a many role models on personal evangelism and one to one discipling all over India.



One of the best examples in UESI was Bro. P. C. Varghese personally worked with Bro. Joseph Abhisekharao in Kotagiri camp and led him to the Lord. Bro. Joseph Abhisheka Rao became a great prayerful young man and developed zeal for student evangelism. He prayerfully led Bro. C.S. Dutt to the Lord. Bro. C. S Dutt became another prayerful and humble man of God. As a student, he led Bro. Sadananda Raju who was Ongole EU first President. Bro. Sadananda Raju, prayerfully led Bro. M.N Ravi Kumar and Dr. Manohar Paul to the Lord. They both are being used as leaders for God in UESI. This is one of the best model of God working in the student ministry and making disciples for God.

In my own experience I came to know the Lord through the personal work of Bro. V. Jacob when we were intermediate students. God gave me a great burden for personal evangelism gave me many opportunities to witness and lead many individuals to the Lord. God helped me to lead my own family members, many students and graduates in UESI, some youth in the Churches and other places. I praise God for these wonderful ministries of life style and personal evangelism. Today in the lockdown the same approach can be applied to lead students and build them for God. It is my prayer that God may help many students and graduates to adopt life- style

and personal evangelism in UESI Telangana and build this fellowship for the glory of God.

## Conclusion

1. What lessons can we learn from the roots of Jesus and Paul and deepen our roots for evangelism?
2. How do we see the role of the Triune God in the plan and functioning of evangelism?
3. Do we understand the authority and the power of the great commission in evangelism?
4. How do we value and utilize the three levels of approaches in evangelism given by Dr.Lindsay Brown?
5. Can we see the strength and importance of the link to pass on the vision of the life style and personal evangelism? How many examples can you identify in your EU/EGF?
6. What is the Lord speaking to you from this study? What is your decision during these days for student evangelism?

★★★★★★★

జులై'20 పజిల్

## పౌలు మొదటి మిషనరీ ప్రయాణం

అపొ. కార్య (13-15 అధ్యాయాలు)

### జవాబులు

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1ఉ | ప | వా | స | ము | | | | | 2 బ | ర్న | బా |
| ల్లా | | | | | | 3 పా | | | హు | | |
| 4స | మా | 5 జ | మం | ది | ర | పు | అ | ది | కా | రు | 6లు |
| ము | | న | | | | | | | ల | | లు |
| | | స | | | | 7 వి | శ్వా | స | ము | | స్త |
| | | మూ | | | 8 దే | | | | | | పో |
| | | హ | | | వు | | | | | | అ |
| | | 9ము | జ్య | రా | ని | వు | 10దే | | | | లు |
| 11 యూ | దు | లు | | | కృ | | వ | | | | దు |
| | | | | | ప | | త | | | | యూ |
| | | | | | | | 12లు | స్త్ర | | | |

విజేత: యం. ప్రియా శశి కిరణ్, యల్.బి.నగర్

# HOLY SCRIPTURES

## *UESI's Doctrinal Statement on Holy Scriptures*

**"The divine inspiration and infallibility of Holy Scripture (by which we understand the 66 books of the Bible), as originally given, and its supreme authority in all matters of faith and conduct."**

## Introduction

The study of the "Holy Scriptures" is a crucial doctrine. Since all other doctrines come from it, it must be a reliable and accurate source of truth. It is the book which contains all the other doctrines that we believe. Since our faith is founded upon the Scriptures, it is important that we study about the Holy Scriptures.

The Bible is the most despised, derided, denied, disputed, dissected, and debated book in all of history. This Bible has been under attack for centuries - for everything you can imagine. Yet the Bible is still the most read, most published, and most translated book in the world. And, most importantly, it's still changing the lives of those who apply what it teaches.

One of the reasons we believe the Bible is God's Word is that it has survived so many attacks throughout history.

Let us try to understand this doctrine of Holy Scriptures under following headings:

- Divine Revelation of the Bible
- Inspiration of the Bible
- The Bible and Uniqueness of the Bible
- The Inerrancy of the Bible
- The Canon of Scriptures
- Reliability of the Bible
- The Authority of the Bible
- Conclusion

## Divine Revelation of the Bible

The word revelation is derived from the Greek word apokalupsis, which means "disclosure" or "unveiling." Hence, revelation signifies God unveiling Himself to mankind.

In the broader use of the term, revelation signifies "God's disclosure of Himself through creation, history, the conscience of man and Scripture. It is given in both event and word.

## General Revelation


General revelation is God revealing certain truths and aspects about His nature to all humanity. This revelation is essential and preliminary to God's special revelation.

God's general revelation we see in:

a) Nature - Ps 19:1-6, Rom 1:18-21

b) Providence - Mt 5:45, Acts 14:15-17, Dan 2:21

c) Conscience - Rom 2:14-15



## Special Revelation

Special revelation involves a narrower focus than general revelation and is restricted to Jesus Christ and the Scriptures. Of course, all that is known of Christ is through the Scriptures.

Therefore, it can be said that special revelation is restricted to the Scriptures.

Special revelation as reflected in the Scriptures:

a) In Christ - Jn 1:18, 5:36-37, 14:10

b) In Scripture - 2 Ti 3:16,17; 2 Pet 1:21

The Scripture may be termed as the living, written Word (Heb. 4:12), while Jesus Christ may be designated the living, incarnate Word revelation (Jn 1:1,14).

## Inspiration of the Bible

### The Necessity for Inspiration

Inspiration is necessary to preserve the revelation of God. If God has revealed Himself but that revelation is not accurately recorded, then the revelation of God is subject to question. Hence, inspiration guarantees the accuracy of the revelation.

Inspiration may be defined as the Holy Spirit's superintending work over the writers so that while writing according to their own styles and personalities, the result was God's Word written - authoritative, trustworthy, and free from error in the original autographs.

"Inspiration is, therefore, usually defined as a supernatural influence exerted on the sacred writers by the

Spirit of God, by virtue of which their writings are given divine trustworthiness." -Benjamin B. Warfield

The strongest defence for the verbal plenary inspiration of the Scriptures is **the testimony of Jesus Christ**.

He testified to the inspiration of the entire Scriptures, the various books of the Old Testament and the actual words of Scripture as they had been originally recorded.

Matthew 5:18."For truly I tell you, until heaven and earth disappear, not the smallest letter, not the least stroke of a pen, will by any means disappear from the Law until everything is accomplished."

In Lk 24:44, Jesus reminded the disciples that all the things written about Him in the law of Moses, the prophets, and the Psalms must be fulfilled.

In addition, **Paul acknowledged** that all Scripture was God-breathed; man was a passive instrument, being guided by God in the writing of Scripture.

2 Ti 3:16, "All Scripture is God-breathed and is useful for teaching, rebuking, correcting and training in righteousness."

**Peter's statement was similar** in emphasizing that, in their passivity, men were carried along by the Holy Spirit in the writing of Scripture.

2 Pet 1:21, "For prophecy never had its origin in the human will, but prophets, though human, spoke from God as they were carried along by the Holy Spirit."

The testimony of each of these witnesses draws attention to the verbal plenary inspiration of Scripture.

## Some false theories about inspiration

**Natural inspiration:** This view teaches that there is nothing supernatural about biblical inspiration. The writers of Scripture were simply men of unusual ability who wrote the books of the Bible in the same way that an individual would write any other book.

**Spiritual illumination:** The illumination view suggests that some Christians may have spiritual insight that although similar to other Christians is greater in degree. In this view, any devout Christian, illuminated by the Holy Spirit, can be the author of inspired Scripture. Adherents to this view suggest that it is not the writings that are inspired; rather, it is the writers who are inspired.

**Partial or dynamic inspiration:** The partial inspiration theory teaches that the parts of the Bible related to matters of faith and practice are inspired whereas matters related to history, science, chronology, or other non-faith matters may be in error. In this view, God preserves the message of salvation amid other material that

may be in error. The partial theory rejects both verbal inspiration and plenary inspiration.

**Conceptual inspiration:** This view suggests that only the concepts or ideas of the writers are inspired but not the words. This view states that God gave an idea or concept to the writer who then penned the idea in his own words. According to this view, there can be errors in Scripture because the choice of words is left to the writer and is not superintended by God. In response, however, it is noted that Jesus (Mt. 5:18) and Paul (1 Thes 2:13) both affirmed verbal inspiration.

**Divine dictation:** The dictation view states that God dictated the words of Scripture and the men wrote them down in a passive manner, being mere amanuenses (secretaries) who wrote only the words they were told to write. This claim would render the Bible similar to the Koran which supposedly was dictated in Arabic from heaven. Although some parts of the Bible were given by dictation (cf. Ex 20:1, "Then God spoke all these words"), the books of the Bible reveal a distinct contrast in style and vocabulary, suggesting the authors were not mere automatons.

## The Bible and Uniqueness of the Bible

The word "Bible" is derived from the Greek word "biblos" meaning "a book". The volume is known by other titles such as "the Scriptures"; "the Writings"; The Word of God; Lk 4:17; II Cor. 3:14; Mk 12:10; Mt 22:29; Heb 4:12. The Bible is a library of 66 books, divided into two main sections; the Old Testament containing 39 books and the New Testament containing 27 books. The Bible was written by 40 authors over a period of 1600 years and by different types of people in different parts of the world and in different languages yet it is a non-contradicting and Truth declaring book.

## The Inerrancy of the Bible

"The inerrancy of the Bible means simply that the Bible tells the truth. Truth can and does include approximations, free quotations, language of appearances, and different accounts of the same event as long as those do not contradict. In the past, it was sufficient to state that the Bible was inspired. However, it has now become necessary to include the terms "verbal, plenary, infallible, inerrant, inspiration. All this has been necessitated because of those who have retained words like inspiration, infallible, and even inerrant while denying that the Bible is free from error.

Inerrancy means the unerring quality of Bible; free from error. It is closely related to another word, infallibility, which defines the Scripture to be reliable and trustworthy to those who turn to it in search of God's truth.

The Bible has been under attack from scientific and historical views, challenging its accuracy and the claim that inerrancy is not taught in the Scripture.

The word canon is used to describe the inspired books. It comes from the Greek word kanon and probably also from the Hebrew qaneh, signifying a "measuring rod." The terms canon and canonical thus came to signify standards by which books were measured to determine whether or not they were inspired.



Therefore, canon of the scriptures is the authoritative list of books that are acknowledged as divinely inspired

The fact that inerrancy is not a Biblical term does not mean that the concept of inerrancy is not taught in the Scripture. Many important concepts like Trinity and rapture, etc., are not Biblical terms.

The main reason why we think the Bible is Inerrant is because the Scripture tells us so.

### 1.A logical proof on the inerrancy of the Bible

Since God is truth (Jn 3:33, Rom 3:4), what's breathed out by God, must also be true (Jn 17:17) and infallible.

### 2.Plenary inspiration of the Scripture (2 Ti 3:16)

Due to the infallible character of God (Tit 1:2), the Son (Jn 14:6) and the Holy Spirit (1 Jn 5:6,7), the Scripture which is inspired by God is also inerrant in every aspect (Mt 22:43-45, 22:32, and Gal 3:17).

### 3.Self claims of Scripture

The Old Testament attests the inerrancy of the Bible. The word of the Lord is flawless (Ps 12:6), it is eternal and stands firm (Ps 119:89), and that every word of God is flawless (Prov 30:5-6). The New Testament teachings that affirm the inerrancy of the Scripture include, Mk 13:11, Lk 12:12-15 and Rev 22:18-19.

## The Canon of Scriptures

If the Scriptures are indeed inspired by God, then a significant question arises. Which books are inspired? Historically, it was important for the people of God to determine which books God had inspired and which ones were recognized as authoritative.


The word canon is used to describe the inspired books.

The word comes from the Greek word kanon and probably also from the Hebrew qaneh, signifying a "measuring rod." The terms canon and canonical thus came to signify standards by which books were measured to determine whether or not they were inspired. Therefore, canon of the scriptures is the authoritative list of books that are acknowledged as divinely inspired

Jews and conservative Christians alike have recognized the thirty-nine books of the Old Testament as

inspired. Evangelical Protestants have recognized the twenty-seven books of the New Testament as inspired. Roman Catholics have a total of eighty books because they recognize the Apocrypha as semi canonical.

## The Old Testament Canon



- The earliest collection of the written words of God was 10 commandments, thus, forming the beginning of the Biblical Canon. (Ex 31:18, 32:16 Due 4:13, 10:4,5, Josh 24:26).
- Moses himself wrote additional scripture to be deposited beside the Ark of the Covenant Deu 31:24-26. The first 4 books were written by Moses and after his death, Joshua added to the collection of written words of God (Josh 24:26). Additions from Moses and Joshua look like contradictions to the commandment "Deu 4:2, 12:32" not to add to it or take away from it. But if we observe that God Himself authorized their additions. Also, God allowed His prophets to write His words (1Sam 10:25, 2 Chro 26:22; Jer 30:2-3).
- The last OT book and the last prophet of OT is Malachi (435 B.C). OT canonisation closed with Malachi [According to history, Ezra went to Jerusalem in B.C 458, Nehemiah B.C 445-433, Esther B.C 464-423].

How did the church recognize which books were canonical?

## The New Testament Canon

The New Testament begins with the writings of the Apostles. The writing of scripture primarily occurs in connection with God's great acts in redemption history.

- OT closes with the expectation of the Messiah to come (Mal 3:1-4, 4:1-6). The NT starts with the Messiah's arrival, death, resurrection and ascension to heaven. The NT consists of the writings of the Apostles (Jn 14:26, 16:13-14).
- Office of Apostle: In the early church are seem to claim an authority equal to that of the OT prophets, on Authority to speak and write words that are God's very words (2 Pet 3:2, I Cor 2:10,13, II Cor 13:3).
- NT authors other than apostles are **Mark**-Peter, **Luke**-Paul**, Jude**-James.
- The book of Jude was not included for long time due to his quote from Enoch (Jude 1:14-15). In the 4th century AD, Judas' letter was accepted by the entire church.
- In AD 367, the 39th Paschal letter of Athanasius contained an exact list of 27 NT books which we have today, accepted by eastern churches.
- In AD 397, (30 years later)the council of Carthage - Representing the churches in western, part of the Mediterranean world agreed with the eastern churches over the same list. These are the earliest lists accepted by the early church.
- Should we expect any more writings to be added to NT Canon?

The Answer is NO. Heb 1:1-2, No more is to be expected or no more writings can be added to the Bible after NT. The Canon is now closed (Rev 22:11-19).

▪In the canon, the arrangement of books may be changed on the basis of Creation (Genesis) and new creation (Revelation).

▪Other writings during NT time : The Gospel of Thomas (Someone else wrote this letter with his name. In this letter there is a concept a women becoming a man. This is against the word of God).

Letters of Ignatius (He wrote 2 letters, one in AD 95 to the Magnesians, and the other in AD 110 to Clement. These letters doctrinal contradictions regarding trinity. He said "Trinity came into existence only after Jesus ascended to Heaven."

▪Other books added to the NT are 2 Peter, 2,3 John, James (Martin Luther rejected this letter) and Jude.

▪The ultimate criterion of canonicity is Divine Authorship not human or ecclesiastical approval.

## Reliability of the Bible

When people question the authenticity and reliability of the Bible, what are they really asking about?

Possible questions behind the question...

1. How do you know if the Bible we have today is the same as the original?

(Issue of accuracy of translation and copying)

2. Assuming that the translation/ copying is accurate, how do we know if the writers did not make up the stories?

3. How do we know that the Bible is not just a myth that was made more attractive over time?

We can confirm the Bible's reliability by using MAP (Manuscripts, Archaeology, Prophecy).

### Manuscripts

How do you know if the Bible we have today is the same as the original?

This is all about issue of accuracy of translation and copying.

Manuscript Evidence: Three evidences can answer this question.

**1. Bibliographical evidence**

- The textual tradition from the original document to the copies and manuscripts of that document we possess today examines how well the texts are transmitted to us.

a)The number of copies of the original

b)The time gap between the original and the existing copies

c)The degree of accuracy of the copies

The number of copies available today are:

▪5,686 hand written Greek N.T. manuscripts

▪10,000 Latin Vulgate

▪Close to 25,000 manuscript copies of portions of the New Testament.

**2. Internal evidence**

- What the document claims for itself

**3. External evidence**

- How the document squares or aligns itself with facts, dates and persons from its own contemporary world.

▪Do other historical materials confirm the reliability of the document?

■ What other sources apart from the documents under analysis, substantiate its accuracy, reliability and authenticity?

### Archaeology

Thousands of archaeological finds support the Bible.

-Nelson Glueck, a respected Jewish archaeologist claims: "It may be stated categorically that no archaeological discovery has ever contradicted a biblical reference."

### Some archaeological discoveries

■ Pharaoh Shishak's attack on Israel (1 Ki 14:25-26) confirmed by the walls of the Temple of Amun.


Mesha Inscription

■ Moab's revolt against Israel (2 Ki 3:4-27) confirmed by the Mesha Inscription.

■ In the 19th C, the Bible was accused of being fictitious because no non-biblical text were written about the Hittites. In 1906, excavations at Hattushash revealed that it was the capital city of the Hittites, silencing the sceptical scholars and archaeologists.

### Prophecy

■ The Bible is literally filled with detailed prophecies that have been fulfilled with 100% accuracy.

■ J.Barton Payne in his Encyclopedia of Biblical Prophecies (P. 665-670) lists 191 prophecies that were literally fulfilled in the life, death, and resurrection of Christ.

## The Authority of the Bible

The Holy Bible carries with it the divine authority of God. Therefore, it is binding upon man, on his mind, conscience, will and heart. The humankind, creed and the universal Church are all subject to the authority of the Holy Bible. God has spoken; we must submit. The eternal 'thus says the Lord' is our authoritative standard. Usually, inspiration and authority are identical, so that what is inspired is also authoritative for teaching and conduct.

People must have a true and authoritative basis for their faith. Many popular religions are based entirely on human ideas and thus are merely theories or philosophies. Christianity is based on the Bible which Christians accept as their final authority because they believe it to be inspired by God. Thus, our first topic for study is the basis for this belief. Why do Christians believe the Bible to be a Book inspired by God? Our answer is found in the Bible itself.

1.The Bible claims to be a revelation of God. (2 Ti 3:16-17, 2 Pet 1:20-21).

2. The authority of the Bible does not depend on our ability to understand it (1 Pet 1:10-11, 2 Pet 3:15).

3.Divine truth cannot be compressed into the life span of any human being. (1 Pet 1:12-13).

4.The authority of the Bible is unchanging as the source of moral conduct (2 Ti 3:16-17).

## Conclusion

The 66 books of the Old and New Testaments comprise the Holy Scripture, which was given by God (2 Ti 3:16) without error in its original autographs through divinely inspired men (2 Pet 1:20-21); that the Scripture is the complete revelation of God to man to which nothing at any time is to be added or detracted whether by new revelations or traditions of men (Deu 4:2, Rev 22:18-19); that the Scripture is to be received, believed, and obeyed because it is in truth the very Word of God (I Thes 2:13). The Scripture reveals the principles by which God will judge mankind (Rom 2:16) and therefore, it is and shall remain to be the supreme standard and authority for all matters of faith, opinion and conduct (I Ti 3:14-15).


**- Ch.Prabhakar Rao,**
Staff, Sangareddy

♦♦♦♦♦♦♦♦♦♦♦

ఆగష్టు'20 పజిల్

## పౌలు రెండవ మరియు మూడవ మిషనరీ ప్రయాణాలు

**అపొ. కార్య (15:36-19:20 అధ్యాయాలు)**



అడ్డం:

1. సమస్తాన్ని నిర్మించిన దేవుడు ఎక్కడ నివసింపడు?
2. మనం దేవుని సంతానమని ఏథెన్స్ వారిలో ఎవరు చెప్పారు?
3. తుయతైర పట్టణస్థురాలైన స్త్రీ ఎవరు? (ఎడమకు)
4. పౌలు ఎక్కడికి వెళ్తున్నప్పుడు సోదె చెప్పు చిన్నది ఎదురు వచ్చింది?
5. దేని గూర్చి విన్నప్పుడు ఏథెన్స్ వారు అపహాస్యం చేశారు?
6. వాక్యమును ఆసక్తిగా అంగీకరించి, లేఖనములు ప్రతిదినము పరిశోధించే సంఘం ఏది?
7. ఎవరి పాఠశాలలో పౌలు శిష్యులను ఏర్పరచుకొని తర్కిస్తూ వచ్చాడు?

నిలువు:

8. పౌలు రెండవ ప్రయాణంలో తనతోపాటు వచ్చింది ఎవరు? (క్రిందకు)
9. మనిష్యుని చేత దేనికి తీర్పు తీర్చ బోయే ఒక దినమును దేవుడు నియమించియున్నాడు? (పైకి)
10. పౌలు తన మ్రొక్కుబడి తలవెంట్రుకలు ఎక్కడ కత్తిరించుకున్నాడు? (పైకి)
11. పౌలు తన ప్రయాణంలో ప్రజలకు ప్రచురించేది ఏమిటి (పైకి)
12. సంఘములు దేనియందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించుచుండెను? (పైకి)
13. అపోల్లో ఎవరి వాదనను బహిరంగంగా ఖండిస్తూ వచ్చాడు (పైకి)
14. చెరసాలలో వాక్యం చెప్పగా ఎవరి కుటుంబం రక్షణ పొంది బాప్తిస్మం పొందింది? (పైకి)



అజ్ఞాత పాత్రలు

# ఎఫ్రాయిము

యోసేపు ఇద్దరి కుమారులను ఆశీర్వదించేటప్పుడు యాకోబు తన కుడి చేతితో ఎఫ్రాయిమును, అలాగే మనష్షేను తన ఎడమ చేతితో ఆశీర్వదించాడు. ఇది దేవుని యొక్క ఏర్పాటు అని తెలుస్తుంది.

ఎఫ్రాయిము అను పేరునకు 'రెండంతలు ఫలవంతం' లేదా 'అభివృద్ధి' అని అర్థము. యోసేపు, తనకు బాధకలిగిన దేశమందు దేవుడు అభివృద్ధి పొందించెనని తన చిన్న కుమారునికి 'ఎఫ్రాయిము' అను పేరు పెట్టాడు.

## కుటుంబ నేపథ్యం

ఐగుప్తు దేశమందు యోసేపునకు పోతీఫెర కుమార్తెయగు ఆసెనతుతో వివాహం అయిన తరువాత ఇద్దరు కుమారులు కలిగారు. వారిలో పెద్దవాడు మనష్షే, రెండవవాడు ఎఫ్రాయిము. వారిరువురిలో దేవుడు ఎఫ్రాయిమును ఎన్నుకున్నాడు. యోసేపు తండ్రియైన యాకోబు తన మరణానికి ముందు, యోసేపును పెద్ద కుమారునిగా స్వీకరించి, రెండంతల స్వాస్థ్యమును ఇచ్చాడు. అంతేగాక, యోసేపు ఇద్దరి కుమారులను ఆశీర్వదించేటప్పుడు యాకోబు తన కుడి చేతితో ఎఫ్రాయిమును, అలాగే మనష్షేను తన ఎడమ చేతితో ఆశీర్వదించాడు. ఇది దేవుని యొక్క ఏర్పాటు అని తెలుస్తుంది. చిన్నవాడైన ఎఫ్రాయిము జనముల సమూహము అవుతాడని, పెద్దవాడైన మనష్షే కంటే గొప్పవాడవుతాడని యాకోబు దీవించాడు. ఎఫ్రాయిము చిన్నవాడైనా, తాను మొదటివాడైయ్యాడు.

## వారసత్వం

ఇశ్రాయేలు 12 గోత్రాలలో ఎఫ్రాయిము వారు ఒక ముఖ్యమైన, బలమైన, జనముల సమూహంగాను

ఆశీర్వదింపబడ్డారు. ఎఫ్రాయిము వంశములో నుండి దేవుడు కొంత మందిని ఆత్మీయ నాయకులుగా చేసాడు. వారిలో ఇశ్రాయేలీయులకు గొప్ప నాయకుడైన యెహోషువ, న్యాయాధిపతుల కాలంలో ప్రవక్తినిగా ఉన్న దెబోరా, సమూయేలు ప్రవక్త ఈ గోత్రము నుండి వచ్చిన వారే.

సొలొమోను రాజు అవిధేయత వలన దేవుడు ఇశ్రాయేలు దేశాన్ని రెండు భాగాలుగా చేసాడు. వాటిలో ఒకటి ఇశ్రాయేలు దేశము. ఇందులోని పది గోత్రములకు యరొబాము రాజుగా చేయబడ్డాడు. ఈ యరొబాము రాజు కూడ ఎఫ్రాయిము గోత్రమునకు చెందిన వాడే. ఇతడు పరిపాలిస్తున్నప్పుడు, ఉత్తర దేశమైన ఇశ్రాయేలు నుండి ప్రజలు దేవున్ని ఆరాధించడానికి యూదా (రెండు గోత్రాలు) దేశానికి వెళ్ళిన యెడల ప్రజలు యూదా దేశానికి రాజైన రెహబాము వైపు మళ్లుతారని, యెరొబాము తలంచి రెండు బంగారపు దూడలను చేయించి ఇవి మీ దేవుడని, నిజమైన దేవున్ని విడిచి ప్రజలు విగ్రహారాధికులగుటకు కారణమయ్యాడు. ఉత్తర దేశములో ఉన్న పది గోత్రముల వారు ఘోరమైన పాపములు చేసారు. హోషేయ గ్రంథ మందు దేవుడు వారి అవిధేయతను చూపించాడు. వారిని అష్షూరు అనే అన్యరాజుల చేతులకు బానిసలుగా అప్పజెప్పాడు. ఇది క్రీ.పూ. 723 లో జరిగింది.

**బలాలు – బలహీనతలు**

**బలాలు**

దేవుని ఏర్పాటులో ఎఫ్రాయిము గొప్పవాడుగాను, బలమైన, విస్తారమైన జనముల సమూహముగాను, ఒక పెద్ద గోత్రముగాను ఉత్తర దేశమందు చూడగలం. అంతేగాక ఎఫ్రాయిము విధేయులైన గోత్రముగా ఎదిగి విస్తరించినట్లు సంఖ్యా 1:32; ద్వితీ 33;17 లలో చూడగలం. న్యాయాధిపతుల కాలంలో మిద్యానీయులతో యుద్ధం చేయడానికి పిలువలేదని ఫిర్యాదు వచ్చినప్పుడు గిద్యోను ఇచ్చిన జవాబును బట్టి, యెఫ్తా ఇచ్చిన జవాబును బట్టి వారు బలమైన జనముగాను, అంతేగాక ఎఫ్రాయిము పేరు ఉత్తర దేశములో ఉన్న పది గోత్రాలలో కేంద్రంగాను కనిపిస్తుంది (న్యాయా 8:1; 12:1-6). ఎఫ్రాయిము పేరుతో దేవుడు ఉత్తర దేశాన్ని చాలాసార్లు పిలిచాడు. ఎఫ్రాయిము పేరుతో ఒక పట్టణం మరియు ద్వారము కూడ నిర్మించబడ్డాయి.

**బలహీనతలు**

హోషేయ గ్రంథంలో ఎఫ్రాయిము పేరు ఇశ్రాయేలీయులకు ప్రతినిధిగా కనిపిస్తుంది. ఎందుకంటే బలమైన, విస్తారమైన జనముల గోత్రము ఎఫ్రాయిము. కాని వారు 'ఐశ్వర్యవంతుడనైతిని, బహు ఆస్తి దొరికెను' అని గర్విస్తున్నట్టు తెలుస్తుంది (హోషేయ 12:8, 13:1). దేవుడు హెచ్చరించినా తమ పిల్లలను విగ్రహాలకు బలి ఇచ్చారు. దేవుని ధర్మశాస్త్రాన్ని లెక్క చేయలేదు (హోషేయ 8:12). దేవుడు ఎఫ్రాయిము వారి భక్తి జీవితం గురించి "ఉదయమున కనబడు మేఘమువలెను పెందలకడ గతించు ప్రాతఃకాలపు మంచువలె నుందురు; కళ్లములోనుండి గాలి యెగురగొట్టు పొట్టువలెను, కిటికీలోగుండ పోవు పొగవలె నుందురు" అని చెప్పాడు (హోషేయ 13:1-5). ఎఫ్రాయిము వారు గర్వించి అన్ని ఇచ్చిన దేవున్నే మరిచిపోయారు.

**ఎఫ్రాయిము వలన మనం నేర్చుకోవలసిన అంశాలు**

1. ఎఫ్రాయిమును దేవుడు బలమైన గోత్రముగా ఆశీర్వదించాడు. కాని అన్నీ ఇచ్చిన దేవున్నే మరిచిపోయారు. దేవుడు మనకిచ్చే వాటి మీద మనస్సు నిలుపుకొని మనం యోగ్యులమని భావించి, గర్వం పెంచుకొని ఆ తరువాత ఇచ్చిన దేవున్నే మరిచిపోయే ప్రమాదం ఉంది.


2. మనష్షే కంటే దేవుడు ఎఫ్రాయిమును ఎన్నోరెట్లు దీవించినట్లు, మత్తయి 25:34 ప్రకారం ఎడమవైపునున్న మన జీవితాలను, క్రీస్తు ప్రేమ చేత ఆయన కుడి చేతి వైపు ఉన్న జీవితాలుగా మార్చాడు. ఒక పాపి క్రీస్తును అంగీకరిస్తే తన జనన క్రమము మార్చబడుతుంది ఏలయనగా మొదటి జననము కంటే రెండవ సారి జన్మించడాన్ని (తిరిగి జన్మించడం) దేవుడు పరిగణిస్తాడు లేక స్వీకరిస్తాడు అని వియర్స్బీ వ్రాసాడు.

3. ఎఫ్రాయిమువారు తమ ఆశీర్వాదాలకు కారకుడైన దేవున్ని మరచి, బయలు దేవతను పూజించారు. ఈ రోజులలో డబ్బు, సెక్స్, అధికారం మనుష్యుల జీవితాలలో విగ్రహాలుగా మారాయి. కరోనా వైరస్ కూడ మనుష్యుల పాపం, అవిధేయత, ఐశ్వర్యం, వస్తు సంపదల వల్ల కలిగిన దేవుని ఉగ్రతగా చూడొచ్చు.

4. ధర్మశాస్త్రంలో మా సామర్థ్యం, బాహుబలం ఇంత భాగ్యం కలుగజేసెనని అనుకోవద్దని ఇశ్రాయేలువారిని దేవుడు హెచ్చరించాడు (ద్వితీ 3:10-20). దేవుని హెచ్చరికలను మరచిన వారి భక్తి ఎగిరిపోయిన పక్షివలె ఉంది. మనం భాగ్యవంతులగుటకు దేవుడే సామర్థ్యము ఇస్తున్నాడని జీవిత చివరి గడియ వరకు జ్ఞాపకం ఉంచుకొని ఆయనను స్తుతించాలి. మనకు కలిగిన వాటిని దేవుని కోసం వినియోగించాలి.

– **యమ్.సుధాకర్**, జహీరాబాద్.

◆◆◆◆◆◆



# మహాత్మ గాంధీని ప్రభావితం చేసిన పవిత్ర గ్రంథం

మహాత్మ గాంధీ పూర్తిపేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. ఆయన అక్టోబర్ 2, 1869లో గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించారు. ఆయన తండ్రి కరమ్‌చంద్ గాంధీ రాజ్‌కోట్‌లో దివానుగా పనిచేసేవారు. 1883లో తన 13వ ఏట కస్తూరిబాతో వివాహం అయ్యింది. 1887లో మెట్రిక్యులేషన్ తరువాత తన పై చదువులకై లండన్ వెళ్ళి న్యాయవిద్యను (బారిష్టరు) పూర్తి చేశారు. భారతదేశానికి వచ్చిన తరువాత తన తల్లి మరణం మరియు బారిష్టరుగా తగినన్ని అవకాశాలు లేకపోవడంతో సౌత్ ఆఫ్రికాలోని భారత కంపెనీ నుండి తనకు వచ్చిన ఒక సంవత్సరం కాంట్రాక్ట్ కొరకై ఆయన అక్కడకు వెళ్ళారు. సౌత్ ఆఫ్రికాలో ఆయనకు ఎన్నో చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ట్రైన్‌లో మొదటి తరగతి నుండి బలవంతంగా త్రోసివేయబడడం వంటి సంఘటనలు ఆయన తన సిద్ధాంతాలను మలచుకోవడంలో ప్రధాన పాత్రను పోషించాయి.

1915లో గాంధీ భారతదేశానికి తిరిగివచ్చారు. అప్పటి రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక మరియు పారిశ్రామిక రంగాలను పరిశీలించారు. ఆయన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరి సంపూర్ణ స్వాతంత్ర్య సాధన కొరకు వారితో చేతులు కలిపారు. స్వాతంత్ర్యోద్యమం కొరకు ఆయన ఎంచుకున్న అహింస విధానం ఆయనను ఇతర నాయకులలో ప్రత్యేకంగా నిలిపింది. ఆయన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రారంభించారు. ఆ తరువాత దండి సత్యాగ్రహం, శాసన ఉల్లంఘన ఉద్యమాలను నడిపించారు. ఆయన చేసిన సత్యాగ్రహ పోరాటాం ఇంకా ప్రజల మన్ననలను అందుకుంటూనే వుంది. అసాధారణ పద్ధతులతో పోరాడి ఆయన అన్ని ఆటంకాలను అధిగమించారు. భారతదేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం రావడానికి ఎనలేని కృషిచేశారు. అహింస విధానం ద్వారా ఆయన బ్రిటిష్ రాజ్యాన్ని అవలీలగా పడద్రోశారు.

“రోమ్‌లో సిలువ వేయబడిన క్రీస్తు చిత్రపటాన్ని చూసినపుడు నేను ఆయన ముందు నా తల వంచక తప్పలేదు”

నేటి దినాన మనం వాడే ప్రతి కరెన్సీ నోటుపై ఆయన బొమ్మను చూస్తాం. అనేక రహదారులకు, ప్రాజెక్టులకు ఆయన పేరును పెట్టారు. గాంధీజీని భారత జాతిపితగా గుర్తిస్తారు. ఆయనను శాంతి, ఓర్పు, సహనానికి మారుపేరుగా చూస్తాం. ఇప్పటికీ భారతదేశంలోను, విశ్వవ్యాప్తంగాను గొప్ప నాయకునిగా చరిత్రలో మిగిలిపోయారు. ఈవిధంగా ప్రజా సమస్యల కొరకై పోరాడటానికి ఆయనను ప్రభావితం చేసిందెవరు? అనే విషయాన్ని మాత్రం ప్రజలు పెద్దగా పట్టించుకోరు. ఆయనను పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ఎంతగానో ప్రభావితం చేసిందని చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఆయన సిద్ధాంతాలు రూపుదిద్దుటలో, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో బైబిల్ ప్రాముఖ్యమైన పాత్రను పోషించింది.

గాంధీజీ తన 19 ఏళ్ళ వయస్సు నుండే పుస్తకాలు చదవడం పట్ల ఎంతో ఆసక్తిని కనబర్చేవారు. ఆయన పరిశుద్ధ గ్రంథం బైబిల్, ఖురాన్, భగవద్గీత, ఆదిగ్రంథ్ మరియు ఉపనిషత్తులు, పురాణాలు, వేదాలు ఇంకా రామాయణం మొదలగు పుస్తకాలను చదివేవారు.


## గాంధీపై క్రీస్తు ప్రభావం

1889లో న్యాయవాద శాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థిగా ఆయన బైబిల్‌లోని పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన గ్రంథాలను చదివారు. క్రొత్త నిబంధన గ్రంథం ఆయనను ఎంతగానో ఆకర్షించింది. గాంధీ సౌత్ ఆఫ్రికా జైలులో ఉన్నప్పుడు కూడా ఎంతో సమయాన్ని పుస్తకాలు చదవడంలో గడిపేవారు. టాల్‌స్టాయ్ మరియు రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ రచించిన ఆధ్యాత్మిక పుస్తకాలు ఆయనను బైబిల్‌ను సరిగా అర్థం చేసుకొనుటలో సహకరించాయి.

లండన్‌లోని ఎసోటెరిక్ సంఘం వారు గాంధీని మొదటిగా ప్రభావితం చేశారు. వారి నిగూఢమైన విశ్లేషణ ద్వారా గాంధీజీ భౌతికవాదాన్ని విడచి బైబిల్‌ను ఒక ఆత్మీయ పుస్తకంగా భావించారు. ఇవాంజలికల్ విధానాలు కలిగిన వెస్లియన్, ప్రెస్బిటేరియన్, బాప్టిస్ట్, క్వాకర్స్ మొదలగు వారు కూడా గాంధీ క్రీస్తును గూర్చి మరియు క్రైస్తవ్యం గూర్చి తెలిసికొనుటకు తోడ్పడ్డారు. రష్యన్ రచయిత టాల్‌స్టాయ్ రచనలను గాంధీ అభిమానించేవారు. బైబిల్ అధ్యయనాల ఆధారంగా ఆయన రచించిన ‘ద కింగ్‌డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ వితిన్ యు’ (1893) అనే పుస్తకం ఆయనకు ఆత్మ శక్తిని అర్థం చేసుకొనుటలో ఎంతో తోడ్పడింది. దాని బలంతోనే ఆయన అహింస, సత్యాగ్రహ ఉద్యమాలను సమర్థవంతంగా నడిపించారు.

## కొండ మీది ప్రసంగం

లండన్‌లో గాంధీ ఒక వెజిటేరియన్ బోర్డింగ్ హౌస్‌లో ఉన్నప్పుడు ఒక భక్తుడు ఆయనను బైబిల్ చదవమని ప్రోత్సహించారు. క్రొత్త నిబంధన తన హృదయాన్ని సూటిగా హత్తుకుంది అని గాంధీ అనేవారు.



ముఖ్యంగా కొండ మీది ప్రసంగం ఆయనను ఎంతో గాఢంగా ప్రభావితం చేసింది. ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు, సమాధాన పరచువారు ధన్యులు, నీతి నిమిత్తము హింసించబడువారు ధన్యులు, వీటన్నిటిలోని సత్యాలను లోకంలో చూడటానికి గాంధీ కృషిచేశారు.

గాంధీ జీవితాన్ని పరిశీలించినట్లయితే ఆయన క్రీస్తు సందేశాన్ని ధరించినవానిగా తన వ్యక్తిగత జీవితంలో మరియు రాజకీయ జీవితంలో చూస్తాం. చరిత్రకారుడు మరియు తాత్వికుడు అయిన విల్

ద్యురంట్ ఈవిధంగా అంటారు. ఆయన క్రీస్తు పేరును తన నోట ఎన్నడూ ఉచ్ఛరించలేదు. కాని కొండ మీది ప్రసంగంలోని ప్రతి మాటను అంగీకరిస్తూ దానిని అనుసరిస్తూ జీవించారు. పరిశుద్ధుడైన అసిస్సివాసియగు ఫ్రాన్సిస్ తరువాత చరిత్రను తన మృదుత్వం, నిరాడంబరత్వం, క్షమాగుణం మొదలగు సద్గుణాలతో ప్రభావితం చేసిన వ్యక్తిగా గాంధీజీని మనము చూడగలం.

## గాంధీ మరియు త్యాగం

"A man who was completely innocent, offered himself as a sacrifice for the good of others, including his enemies and became the ransom of the world. It was a perfect act"

- Mahathma Gandhi on Jesus Christ

త్యాగం చేయకుండా ఏదీ సాధ్యపడదని గాంధీ విశ్వసించేవారు. "రోమ్‌లో సిలువ వేయబడిన క్రీస్తు చిత్రపటాన్ని చూసినప్పుడు నేను ఆయన ముందు నా తల వంచక తప్పలేదు." దేశాలు కాని, వ్యక్తులు కాని అటువంటి సిలువ శ్రమలు అనుభవం ద్వారా మాత్రమే నేర్చుకోగలవు. ఇతరులను బాధ పెట్టడం ద్వారా సంతోషం కలుగదు గాని వ్యక్తిగతంగా అనుభవించడం ద్వారానే ఆనందం పొందగలము.


ఉపవాసాన్ని ఆచరించడం ద్వారా త్యాగ జీవితాన్ని అభ్యాసం చేశారు గాంధీ. తాను నమ్మిన సత్యాల ద్వారా ప్రజలను ప్రభావితం చేశారు. గాంధీ స్వాతంత్రోద్యమ సమయంలో 17 సార్లు బహిరంగ ఉపవాసానికి పిలుపునిచ్చారు. వాటిలో అతి పెద్దదైన 21 రోజుల నిరాహార దీక్ష. గాంధీ ప్రస్తావించిన 7 భయంకరమైన పాపాలలో ఒకటి త్యాగం లేకుండా ఆరాధించుట. ఆయన దేవుని ఆరాధించుట అనే కార్యాన్ని త్యాగపూరిత దృక్పథం కలిగి చేయాలని విశ్వసించేవారు. చరఖా త్యాగపూరితమైన కార్యానికి సంకేతం. స్వదేశీ ఉద్యమంలో దానిని సమగ్రపరిచారు. సత్యాన్ని ఎటువంటి రాజీ లేకుండా ఎటువంటి పరిస్థితిలోనైనా దృఢంగా పట్టుకోవాలని ఆయన విశ్వసించేవారు. తన జీవితకాలమంతా అనేక కఠిన పరిస్థితులను, అన్యాయాలను ఎదుర్కొన్నారు. ఆయన సత్యం కోసం నిలబడి పోరాడారు. ఆయన ఎటువంటి తప్పిదం చేయనప్పటికీ 11 సార్లు జైలు శిక్షను అనుభవించారు.

## దేవునిరాజ్యం

చౌరిచేరా సంఘటన - గాంధీ దేవుని రాజ్య నియమాలను మన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో



ఉపయోగించారు. సహాయ నిరాకరణ ఉద్యమం తరువాత దేశమంతటా నిరసనలు వెల్లువెత్తాయి. కాని చౌరిచేరా సంఘటనలో పోలీసులు ఉద్యమకారుల పై కాల్పులు జరిపినపుడు వారు పోలీసులపై తిరగబడి పోలీస్ స్టేషన్‌ను కాల్చివేసి 23 మందిని హతమార్చారు. ఈ సంఘటన ద్వారా గాంధీ ఆ ఉద్యమాన్నే రద్దుచేశారు. ఆ ఉద్యమం ప్రజలను ఎంతో ఆకర్షించినప్పటికి దానిని రద్దు చేయడమే మంచిదని గాంధీ భావించారు. ఆయన పార్టీలోని నాయకులు కూడా ఆయనను విమర్శించారు. చరిత్రలోనే అతి పెద్ద ఉద్యమాన్ని ఐక్యంగా జరిపించిన ఉద్యమం అది. కాని ఉద్యమం గాంధీని పెద్దగా కదిలించలేదు గాని ఉద్యమం వెనుక ఆదర్శానికి ఆయన కట్టుబడ్డారు. తన ఉద్యమం ద్వారా ఒక్క చోట హింస ప్రజ్వరిల్లడం తాను నమ్మిన దేవుని రాజ్యపు విలువలకు వ్యతిరేకం అని ఆయన నమ్మారు. ఉద్యమాన్ని త్యాగపూరితంగా జరిపించాలి కాని ఇతరులను హింసించుట ద్వారా చేయకూడదు అని ఆయన నమ్మారు.




లియో టాల్‌స్టాయ్ రచించిన 'ద కింగ్‌డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ విథిన్ యు' అనే పుస్తకం ద్వారా ఎంతో ప్రభావితం చేయబడ్డాడు. యేసుక్రీస్తు లూకా 17:21 లో పలికిన మాటల ఆధారంగా టాల్‌స్టాయ్ దీనిని రచించాడు. గాంధీ టాల్‌స్టాయ్ ఉత్తరాలు రాసుకునే వారు. దేవుని రాజ్యానికి చెందిన వేదాంతపరమైన విషయాలను చర్చించుకునేవారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీ యేసుక్రీస్తు యొక్క దేవుని రాజ్యపు బోధనలు అనేకమైన వాటిని విప్లవాత్మకంగా అన్వయించినట్లుగా చూస్తాము. ఆయన అంటరానితనం గురించి పోరాడారు. మత్తయి

19:24 లో చెప్పబడినట్లు అనుసరిస్తూ తన భోగభాగ్యాలన్ని విడనాడి స్వల్పమైన వాటితో జీవించుట అలవర్చుకున్నారు. అన్ని పనులు దేవుని కొరకు చేయతగినవే. ఏ పని చేయడం కూడా మన హోదాని తగ్గించదు అనే విషయాన్ని తెలుసుకున్నారు. తాను తెలుసుకొనిన సత్యాలను తన వ్యక్తిగత జీవితంలో కూడా అన్వయించుకున్నారు. ఆ తరువాత బహిరంగంగా అమలుపర్చి చరిత్ర సృష్టించారు.

**ముగింపు**



మార్టిన్ లూథర్ కింగ్ తాను వేదాంత విద్యను అభ్యసించే దినాలలో గాంధీని మొదటిసారిగా కలుసుకున్నాడు. గాంధీ, క్రీస్తు సత్యాలను బహిరంగంగా అమలుపర్చడం చూసి ఆశ్చర్యచకితుడయ్యాడు. గాంధీ ప్రేమ, అహింస అనే నైతిక విలువల ద్వారా భారత దేశంలో స్వాతంత్ర్యాన్ని సాధించగలిగారు. అవే పద్ధతులను జాతి అసమానత ఉద్యమంలో ఉపయోగించి మార్టిన్ లూథర్ కింగ్ తన పోరాటాన్ని కొనసాగించాడు.

దక్షిణ ఆఫ్రికాలో నెల్సన్ మండేలా, బర్మాలో ఆంగ్ సాన్ సూకీ, వియత్నాంలో హోచిమిన్, అమెరికాలో బరాక్ ఒబామా మొదలగు ఎందరో గాంధీజీని ఆదర్శంగా తీసుకున్నారు. క్రీస్తు భోధనల ద్వారా తాను ప్రభావితుడై అనేకులను ప్రభావితం చేశారు మహాత్మ గాంధీ. ఒక క్రైస్తవేతరుడు ఈవిధంగా యేసును గౌరవించి అనుకరించగలిగితే, మరి క్రైస్తవులు కూడా ఇంకా ఎంతగా క్రీస్తును అనుకరించగలుగుతున్నారు.?

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

– **రూత్ వినయ్**, రంగారెడ్డి జిల్లా

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## NEWS ALERTS

★ కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ప్రకటించిన 5వ విడత స్వచ్ఛర్యాంకుల్లో లక్షకుపైబడిన జనాభా ఉన్న 100 నగరాల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ వరుసగా నాలుగోసారి తొలిర్యాంక్ సాధించింది. గురువారం కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హర్‌దీప్‌సింగ్ వెల్లడించిన 2020 స్వచ్ఛ సర్వేక్షణ్ ఫలితాల్లో గుజరాత్‌లోని సూరత్–2వ, నవీ ముంబయి 3వ స్థానంలో నిలిచాయి. ఈసారి హైదరాబాద్‌కు 65వ ర్యాంకు దక్కింది.

★ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్– తెలంగాణ (దోస్త్) ద్వారా అభ్యర్థులు ఈ నెల 24 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు దోస్త్ తాజా నోటిఫికేషన్, కాలపట్టికను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ తుమ్మల పాపిరెడ్డి, దోస్త్ కన్వీనర్ ఆచార్య ఆర్.లింబాద్రి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్, విద్యామండలి ఉపాధ్యక్షుడు వి.వెంకటరమణ, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు గురువారం విడుదల చేశారు. పూర్తి వివరాలను దోస్త్ వెబ్‌సైట్ www.dost.cgg.gov.in ద్వారా తెలుసుకోవచ్చు.

★ నిఫ్టీ–50 సూచీలోకి దివీస్ ల్యాబ్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లను చేర్చనున్నారు. ప్రస్తుతం సూచీలో ఉన్న భారతీ ఇన్‌ఫ్రాటెల్, జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లను తొలగించి వీటి స్థానంలో దివీస్, ఎస్‌బీఐ లైఫ్ షేర్లు రానున్నాయి. ఈ మార్పు చేర్పులు వచ్చే నెల 25 నుంచి అమల్లోకి రానున్నాయి.

★ ఫిడే ఆన్‌లైన్ చెస్ ఒలింపియాడ్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. రష్యాతో కలిసి ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ని సొంతం చేసుకుంది. ఫిడే ఆన్‌లైన్ చెస్ ఒలింపియాడ్‌లో భారత్ తొలిసారి స్వర్ణం సాధించింది. 93 ఏళ్ల చెస్ ఒలింపియాడ్ చరిత్రలో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం. భారత్‌ను విజేతగా నిలపడంలో కోనేరు హంపి కీలక పాత్ర పోషించారు. ఫైనల్‌లో రష్యాకు చెందిన అలెగ్జాండ్రాతో తలపడ్డారు. మ్యాచ్ డ్రా కావడంతో ఫిడే అధ్యక్షుడు డ్వోర్కోవిచ్ భారత్– రష్యాను ఉమ్మడి విజేతగా ప్రకటించారు.



నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై
బహుబలము గలదై యుండును
– యాకోబు 5:16

ఆగష్టు 2020

# ప్రార్థనాంశాలు

**నార్త్ తెలంగాణ**
రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో. ఎన్. మోహన్ & సహోదరి. స్నేహ లత
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : ఆదిలాబాద్ – సహో. సి. రఘుపతి

### జెఎన్‌టియు జగిత్యాల

క్యాంపస్ సమీపంలోని చర్చ్‌లో సహవాసంగా కూడుకొనుటను బట్టి స్తుతించండి

చర్చ్ మరియు ఇయు మధ్య సరియైన సంబంధాలు, క్యాంపస్‌లోని విశ్వాస విద్యార్థులకు ఇయు దర్శనం కొరకు, ఐజక్ అన్న ఫ్యూచర్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి

### మంచిర్యాల

ప్రారంభించబడిన బాయ్స్ ఇబియస్‌ను బట్టి స్తుతించండి

గర్ల్స్ ఇబియస్‌కు అటెండ్ అగుచున్న స్టూడెంట్స్ రక్షణ, బాయ్స్ ఇబియస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, ఆన్‌లైన్‌లో జరుగుచున్న బిబియస్ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి

### కాటారం

ఇప్పటివరకు దేవుని కాపుదల బట్టి స్తుతించండి

బ్రదర్ రాజకుమార్ నూతన గృహం, బ్రదర్ మధు సిస్టర్ ఇందు ఒకే స్థలంలో స్థిరపడులాగున, ఇయర్ ప్లాన్ కొరకు, సిస్టర్ సంధ్య పేరెంట్స్ రక్షణ, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్‌మెంట్, గ్రాడ్యుయేట్స్ చిల్డ్రన్ స్టడీస్ మరియు ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

### కరీంనగర్

కరోనా పరిస్థితి నుండి అందరి కాపుదలను బట్టి స్తుతించండి

బ్రదర్ జాన్ రాజేష్ ఆరోగ్యం, ఆర్థిక అవసరతల కొరకు, స్టాఫ్ బ్రదర్ మోహన్, సిస్టర్ స్నేహ ఆరోగ్యం, పరిచర్యలో దేవుని నడిపింపు, బ్రదర్స్ రమేష్, జాన్ రాజేష్, ప్రవీణ్, భరత్, సిస్టర్స్ వినీల, ఉమ కుటుంబాలు మరియు బ్రదర్స్ మైఖేల్, గణేష్ కొరకు ప్రార్థించండి

## వెస్ట్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహేరాజ్

మెదక్ – సహో. పి. నరేందర్

స్టాఫ్:

ఆర్మూర్–సహో.కె.రవికుమార్ & సహోదరి.అరుణ కుమారి

సంగారెడ్డి – సహో.సి.హెచ్.ప్రభాకర్ & సహోదరి.సుష్మ

స్టాఫ్ కో–ఆర్డినేటర్: సిద్ధిపేట–సహో.సి.సిహెచ్.నాగరాజ్

### సిద్ధిపేట

నూతన స్టాఫ్, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్, మెడికల్ కాలేజ్ గర్ల్స్ ఇబియస్, డిగ్రీకాలేజ్ బాయ్స్ బిబియస్ బట్టి స్తుతించండి

గ్రాడ్యుయేట్స్ చురుకుగా ఇజియఫ్‌లో పాల్గొనునట్లు మరియు స్టూడెంట్స్‌ని మెంటర్ చేయునట్లు, ఇయర్ ప్లాన్, ఇయు ఇజియఫ్ కమిటీల కొరకు, స్టూడెంట్స్ క్వయిట్ టైం అర్థవంతంగా చేసుకొనునట్లు, స్టూడెంట్స్ వారి గ్రామాలలో వ్యక్తిగత సువార్త చేయునట్లు ప్రార్థించండి

### పతాన్‌చెరువు

రెగ్యులర్‌గా జరుగుతున్న ఇయు, ఇజియఫ్, బైబిల్ స్టడీస్, నేషనల్ మరియు స్టేట్‌కు కాంట్రిబ్యూషన్ పంపించుటను బట్టి స్తుతించండి

కోవిడ్ పాజిటివ్ వచ్చిన సిస్టర్ సుమిత్ర స్వస్థత కొరకు, అందరి కాపుదల, రెగ్యులర్ యంపిసిల కొరకై ప్రార్థించండి

### కామారెడ్డి

క్రమంగా జరుగుచున్న ప్రేయర్ సెల్, అందరి ఆరోగ్య విషయంలో దేవుని కాపుదలకై స్తుతించండి

బిబియస్, ఇయర్ ప్లాన్, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, సహవాసంలో ఐక్యత, ఆగష్టు మొదటి వారంలో జరగనున్న ఇబియస్ నిమిత్తం ప్రార్థించండి

### సంగారెడ్డి

సిస్టర్ శ్రీజకు వచ్చిన గవర్నమెంట్ జాబ్, బ్రదర్ సునీల్ నూతన గృహం, ప్రహర్షకు హెచ్‌పియస్, బేగంపేటలో వచ్చిన సీట్ కొరకై స్తుతించండి

ఎమ్ఎన్ఆర్, జెఎన్‌టియులో క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ రాజకుమార్ జాబ్, బ్రదర్స్ సాల్మన్, వీరేశం, సిస్టర్స్ అవనీల, మధులత వివాహం నిమిత్తం, సిస్టర్స్ పార్వతి, విక్టోరియా జాబ్ కొరకు, స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్ కుటుంబం, గ్రాడ్యుయేట్స్ కుటుంబాల కొరకు, ఎస్‌టి హాస్టల్‌లో బైబిల్ స్టడీస్ ప్రారంభమగునట్లు ప్రార్థించండి

### మెదక్

బ్రదర్ అశోక్‌కు దేవుడు అనుగ్రహించిన నూతన గృహం, జానీ అభిషేక్‌కు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో అనుగ్రహించిన మంచి ఫలితాన్ని బట్టి స్తుతించండి

ఇబియస్, బిబియస్‌లు తిరిగి ప్రారంభించుటకు, లోకల్ స్టూడెంట్స్ కొరకు, బ్రదర్ వెంకటరత్నం ఆరోగ్యం, స్కిన్ కాన్సర్‌తో బాధపడుచున్న అతని తల్లిగారి ఆరోగ్యం కొరకు, బ్రదర్ పాల్ చర్చ్ నిర్మాణం, కిడ్నీ వ్యాధితో బాధ పడుచున్న బ్రదర్ సైదా తల్లిగారు, మోకాళ్ల నొప్పితో బాధపడుచున్న తండ్రి గారి కొరకు, సిస్టర్ నిర్మల వివాహం, బ్రదర్ ఆనంద్‌కు సంతానం అనుగ్రహించబడునట్లు ప్రార్థించండి

### నిజామాబాద్ జోన్1

జరిగిన ఇనాగరల్ ఫంక్షన్, కమిటీ మెంబర్స్ ఓరియంటేషన్, జరుగుతున్న ఇబియస్, బ్రదర్ రాము (జార్ఖండ్), సిస్టర్ అనురాధల వివాహం బట్టి స్తుతించండి

జులైలో జరిగే ఇబియస్‌లు, గాస్పెల్ ఈవెనింగ్, రెగ్యులర్ బిబియస్, ఇజియఫ్, అందరి ఆత్మీయ ఎదుగుదల, ఆరోగ్యం, బ్రదర్ స్టాఫ్ రవికుమార్ ఫ్యామిలీ, మినిస్ట్రీ నిమిత్తం ప్రార్థించండి

### నారాయణ ఖేడ్

ఇయు మరియు ఇజియఫ్ సభ్యులందరికి దేవుడు అనుగ్రహించిన కాపుదలను బట్టి స్తుతించండి

సిస్టర్ రూత్ ట్రాన్స్‌ఫర్, అందరి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

### జహీరాబాద్

అందరి కాపుదల, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, యంపిసిలు ఏర్పరచుటను బట్టి స్తుతించండి

యంపిసిలు క్రమంగా కొనసాగుటకు, బిబియస్‌లు ఆన్‌లైన్‌లో స్టార్ట్ చేయుటకు, అందరి ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్ రోజా సుఖ ప్రసవం, బ్రదర్స్ మధు, ఎనోష్, నిఖిల్ ఆత్మీయ ఎదుగుదల, స్టడీస్, ఆర్థిక ఇబ్బందుల నిమిత్తం, బ్రదర్ శంకర్ భార్య సుఖ ప్రసవం, సిస్టర్ ప్రవీణ కాలినొప్పి, జాషువ,

సూసన్నలకు మంచి ఆరోగ్యం, బ్రదర్ రమేష్ భార్యకు స్వస్థత, బ్రదర్ సీమోన్ జాబ్ నిమిత్తం ప్రార్థించండి

### సౌత్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో. వెంకస్వామి
స్టాఫ్:
మహబూబ్‌నగర్–సహో. యం. ఓబులేసు & సహోదరి. గౌరి దేవి
నల్గొండ – సహో. యన్. శ్రీనివాస్ & సహోదరి. ఉషా
స్టాఫ్ కో–ఆర్డినేటర్: సూర్యపేట – సహో. సుధాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహో. జి. దేవేందర్, గద్వాల్

### షాద్‌నగర్

జరుగుతున్న ఇజియఫ్, సిస్టర్ రమాదేవి వివాహం నిశ్చయమైనందుకు, ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి

సిస్టర్ రమాదేవి వివాహం, ఇయర్ ప్లాన్, ఇయు క్యాంప్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ స్ఫూర్తి, అభి, శ్యాం, చందన, అర్చన, రమ్య, సోని రక్షణ కొరకు ప్రార్థించండి

### కోదాడ

నూతన కమిటీ, ఇయర్ ప్లాన్, సిస్టర్ అరుణ డిపార్ట్‌మెంటల్ పోస్ట్ కొరకై స్తుతించండి

బ్రదర్ రాజు జాబ్, బ్రదర్ నాయుడు బాబు పాలిటెక్నిక్ సెట్ రిజల్ట్, సిస్టర్ హిమబిందు ఫ్యూచర్ స్టడీస్, బ్రదర్ రత్నాకర్ ఆత్మీయ ఎదుగుదల మరియు బ్రదర్ ఇన్ లా ఆరోగ్యం, సిస్టర్ హేమలత సుఖ ప్రసవం, బ్రదర్ కొండలరావు జాబ్, బ్రదర్ సంజీవరావు జాబ్ నిమిత్తం ప్రార్థించండి

### సూర్యపేట

2019–20 లో దేవుని కాపుదల, సమృద్ధి , నూతన స్టాఫ్ కో–ఆర్డినేటర్ ఎమ్. సుధాకర్‌ను బట్టి స్తుతించండి

ఎస్‌టి బాయ్స్ హాస్టల్, ఎస్‌సి గర్ల్స్ హాస్టల్‌లో ఇబియస్ సెల్ కొనసాగునట్లు, ఇజియఫ్ సభ్యులంతా తమ రోల్‌ను నిర్వర్తించునట్లు, ఆర్థిక అవసరాల నిమిత్తం, గవర్నమెంట్ మెడికల్ కాలేజీని రీచ్ అగునట్లు, బ్రదర్ ప్రశాంత్ ఫ్యూచర్ మరియు వివాహం కొరకు, నూతన స్టాఫ్ కోఆర్డినేటర్ ఎమ్. సుధాకర్ ఆరోగ్యం, ప్రయాణాలు, పరిచర్య నిమిత్తం, ఎంప్లాయిస్ కొరకు, ఇబియస్ స్టార్ట్ చేయునట్లు ప్రార్థించండి

### మహబూబ్‌నగర్

అందరి కాపుదల, క్రమంగా జరుగుచున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి

యంపిసిలు క్రమంగా జరుగునట్లు, స్టూడెంట్స్ మీనింగ్‌ఫుల్ క్వయిట్ టైం మరియు ప్రేయర్ లైఫ్ కలిగి ఉందునట్లు, క్రమంగా బిబియస్ జరుగునట్లు, బ్రదర్ ప్రతాప్ వివాహం, బ్రదర్ రవికుమార్ ట్రాన్స్‌ఫర్ మరియు తల్లిగారి ఆరోగ్యం, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, పాలమూరు యూనివర్సిటీలో కాంటాక్ట్స్ కొరకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, గ్రాడ్యుయేట్స్ చిల్డ్రన్ యొక్క రక్షణ, అందరి కాపుదల నిమిత్తం ప్రార్థించండి

### సెంట్రల్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్– సహో. కె. గాబ్రియేల్ & సహోదరి. నీతూ మస్సీ
రంగారెడ్డి–సహో. ఎ. అప్పారావ్ & సహోదరి. సుజానా వెస్టన్
కూకట్‌పల్లి – సహో. జి. సందీప్ & సహోదరి. సుమ సింధూరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్

### ఉప్పల్

దేవుని కాపుదల, గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్ ఆరోగ్యం బట్టి స్తుతించండి

సిస్టర్ దివ్య రిజల్ట్ మరియు పిజి సీట్, బ్రదర్ నాగు జాబ్, మినిస్ట్రీ, ఫ్యామిలీ బాలెన్స్ కొరకు, స్టూడెంట్ అస్మిక పేరెంట్స్ ఆరోగ్యం, చెల్లెలు శైలజ ఆరోగ్యం, స్టూడెంట్స్ మనీష, శిరీషల ఆత్మీయ ఎదుగుదల, పేరెంట్స్ ఆరోగ్యం కొరకు, స్టూడెంట్ ఇనాక్ రెగ్యులర్ క్వయిట్ టైం, పేరెంట్స్ ఆరోగ్యం, బ్రదర్ ప్రవీణ్ జాబ్ నిమిత్తం ప్రార్థించండి

### వికారాబాద్

ఆన్‌లైన్‌లో క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ కొరకై స్తుతించండి

యంపిసి సెల్స్, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ అరుణ్ కుటుంబ సమస్యలకు జవాబు వచ్చునట్లుగా ప్రార్థించండి

### కూకట్‌పల్లి

దేవుని కాపుదల, క్రమంగా జరుగుచున్న గర్ల్స్ బైబిల్ స్టడీస్, ఆన్‌లైన్ ప్రేయర్స్, ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి

బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, యంపిసి సెల్స్, న్యూ అకడమిక్ ఇయర్‌లో మినిస్ట్రీ కొరకు, స్టూడెంట్స్ ఈ సమయాన్ని సరిగ్గా వినియోగించు కొనునట్లు, ఏజియమ్ కొరకు, లేడీ గ్రాడ్యుయేట్లు పరిచర్యకు అందుబాటులో ఉండునట్లు ప్రార్థించండి

### సనత్ నగర్

ఇయు మరియు ఇజియఫ్ సభ్యులందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి

బ్రదర్స్ విశాల్, రామకృష్ణ, సురేష్, సాల్మన్, గోపాల్ వివాహం, అశోక్ మరియు రాజు గవర్నమెంట్ జాబ్స్ కొరకు ప్రార్థించండి

### వనస్థలిపురం

క్రమంగా జరుగుచున్న బిబియస్, దేవుని కాపుదలను బట్టి స్తుతించండి

నితీష్ ఎంటెక్ ప్రాజెక్ట్, ఆత్మీయ ఎదుగుదల, జాబ్ కొరకు, కండక్టర్‌గా పని చేస్తున్న వినయ్ తండ్రి గారి కాపుదల, అతని స్టడీస్, కుటుంబ రక్షణ, బ్రదర్ మనోజ్‌కు జరిగిన కిడ్నీ ఆపరేషన్, బ్రదర్ ప్రకాష్ పినతండ్రి గారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

### బిహెచ్ఇఎల్

బ్రదర్ జోషి, అనితలకు దేవుడు అనుగ్రహించిన పాపను బట్టి, అందరి కాపుదల, జరుగుచున్న ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి

బ్రదర్ సాలుబాబు ప్రిమెచ్యూర్ బేబి యొక్క హార్ట్ చికిత్స కొరకు, సిస్టర్స్ ప్రియాంక, రూపలకు సుఖ ప్రసవం, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, యంపిసి సెల్స్, నూతన కాంటాక్ట్స్ ఫాలో అప్, కాన్సర్‌తో బాధ పడుచున్న సిస్టర్ ప్రేమలత రాయ్ స్వస్థత కొరకు ప్రార్థించండి

### నాచారం

అందరి కాపుదల, ఇంటర్ స్టూడెంట్స్ దెబోర, చరణ్, శ్యామ్‌కు వచ్చిన మంచి ఫలితాలు బట్టి స్తుతించండి

గర్ల్స్ మినిస్ట్రీ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, జోన్‌లో పరిచర్య కొరకు ప్రార్థించండి

### ఓయు జోన్

బ్రదర్ సునీల్ మరియు కుటుంబం కోవిడ్-19 నుండి రికవర్ అయినందుకు, సిస్టర్ మమత, సిస్టర్ అరుణ భారతిలకు ఇచ్చిన స్వస్థత, జూలై 10న జరిగిన బ్రదర్ గోపి వివాహం, బ్రదర్ మోషేబాబు షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో వుండుటకు, అర్థవంతమైన బాయ్స్, గర్ల్స్ బిబియస్ మరియు ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి

కోవిడ్-19 ఎఫెక్ట్ అయిన కుటుంబాలు పూర్తిగా కోలుకొనునట్లు, మోషేబాబు అన్న ఫిజియో థెరపీ డైలీ జరుగుటకు, ఆగష్టు 6న జరుగనున్న బ్రదర్ ప్రసన్న వివాహం కొరకు, అందరి కుటుంబాలకు కోవిడ్-19 నుండి కాపుదల, అర్థవంతమైన యంపిసిలు, బిబియస్, గ్రాడ్యుయేట్స్ ఫ్యూచర్, శాలరీ క్రమంగా వచ్చునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, లంగ్ కాన్సర్‌తో బాధ పడుచున్న సిస్టర్ అరుణ భారతి తండ్రిగారి కొరకు, జాండీస్‌తో బాధ పడుచున్న సిస్టర్ మంజుల, ఆస్తమాతో బాధపడుచున్న సిస్టర్ సుజాత నిమిత్తం ప్రార్థించండి

### బోయినపల్లి

బ్రదర్ బాబి మరియు ఎలీనాలకు దేవుడు అనుగ్రహించిన కుమారుడు ఆషేర్‌ను బట్టి స్తుతించండి

సిస్టర్ ఎలీనా, ఆషేర్‌ల ఆరోగ్యం మరియు కాపుదల కొరకు, యంపిసి సెల్స్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి

### కొంపల్లి

నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీలు, జరిగిన ఇనాగరల్ ప్రోగ్రాం, హన్నా ఇంటర్ రిజల్ట్స్, బ్రదర్ తిలక్ నూతన గృహం, బ్రదర్ యాకోబ్ కుమారుని మొదటి బర్త్ డే, బ్రదర్ ఒవెన్స్ నూతన గృహం బట్టి స్తుతించండి

కొంపల్లి, దూళ్లపల్లి, మేడ్చల్, దేవరాయమ్జల్‌లో బైబిల్ స్టడీస్ కొరకు, బ్రదర్ యాకోబ్ కుటుంబం మరియు జాబ్, కొంపల్లి ఇయర్ ప్లాన్, బ్రదర్ సుధీర్, సిస్టర్ మాధవి కుటుంబం మరియు మినిస్ట్రీ, సిస్టర్ మాధవి నెక్ పెయిన్ నుండి స్వస్థత, జోనాతాన్ స్టడీస్ మరియు రక్షణ, సిస్టర్ శ్వేత, ఆమె బిడ్డ ఆరోగ్యం, జోయెల్లి యొక్క స్కిన్ ఎలర్జీ నుండి స్వస్థత నిమిత్తం ప్రార్థించండి

**ఈస్ట్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్ – సహో. వేణు

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్

వరంగల్ – సహో. యం. అనీల్

స్టాఫ్: సహో. రాజేష్ దాసరి & సహోదరి. జ్యోతి

స్టాఫ్ అండర్ ప్రొబేషన్: సహో. ఎల్. శ్రీధర్

**భూపాలపల్లి**

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ మధ్య సహవాసం, స్టూడెంట్స్ స్టడీస్, బ్రదర్ శంకర్ కుటుంబం కొరకు ప్రార్థించండి

**జనగాం**

ప్రస్తుత పరిస్థితిలో ఇక్కడి స్టూడెంట్స్ అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, స్టడీస్ కొరకై ప్రార్థించండి

**రాంపూర్**

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్‌తో సహవాసం కలిగియుండునట్లు, బ్రదర్ అరుణ్ మరియు రాజుల ఇండస్ట్రీ గ్రోత్ కొరకు ప్రార్థించండి

**ఏటూరినాగారం**

స్టూడెంట్స్ కాన్టాక్ట్స్ నిమిత్తం ప్రార్థించండి

**ములుగు**

గోవిందరావ్ పేట లోకల్ స్టూడెంట్స్ కొరకు ప్రార్థించండి

**పరకాల్**

లోకల్ స్టూడెంట్స్ కొరకు, బ్రదర్ ఉప్పయ్య కొరకు ప్రార్థించండి

**ఘనపూర్**

స్టూడెంట్స్ అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్‌తో సహవాసం కలిగియుండునట్లు ప్రార్థించండి

**తొర్రూరు**

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్‌తో సహవాసం కలిగియుండునట్లు, సిస్టర్ ఉపేంద్ర వివాహం నిమిత్తం ప్రార్థించండి

**నరసంపేట**

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, బ్రదర్ సునీల్ వివాహం కొరకు ప్రార్థించండి

**వరంగల్**

గడిచిన సంవత్సరంలో జరిగిన పరిచర్య, దేవుని ఉద్దేశాల కొరకు టెక్నాలజి వినియోగం, బ్రదర్ అనిల్ మరియు సుధ దంపతులకు కలిగిన కుమారుని బట్టి స్తుతించండి

ఇయు స్టూడెంట్స్ అందరి స్టడీస్, హెల్త్, ఫైనాన్సియల్ సపోర్ట్, ఇయర్ ప్లాన్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ కొరకు, మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేయుచున్న గ్రాడ్యుయేట్స్ కొరకు, ఎఫెక్టివ్ యంపిసిల నిమిత్తం, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ నిమిత్తం ప్రార్థించండి

*Pray as though everything depended on God. Work as though everything depended on you - St. Augustine*



కథానిక

# తిరిగిరాని కాలం

రవి నా చిన్ననాటి నుండి మంచి స్నేహితుడు. ఒకటో తరగతి నుండి కలిసే చదువుకున్నాం. రేయ్! అని ఒకరినొకరు పిలుచుకొనేంత ఫ్రెండ్‌షిప్. నేనంటే వాడికెంతో అభిమానం. నువ్వు చాలా పద్ధతిగా ఉంటావ్‌రా! నువ్వు క్రిష్టియన్ అవడం వల్ల ఇలా ఉంటావనుకుంటా అంటాడు. క్రిష్టియన్‌గా పుట్టడం వల్ల కాదు గాని క్రీస్తుని స్వంత రక్షకునిగా అంగీకరించి నందుకే పద్ధతిగా ఉంటానని చెప్పాలనుకుంటా కాని ఎప్పుడూ చెప్పలేదు. మేమిద్దరం కలిసి మా ఇంటి ముందే క్రికెట్, షటిల్ ఆడుకుంటాం. నేను కూరగాయల కోసమని బైక్ స్టార్ట్ చేస్తే వాడొచ్చి వెనుక కూర్చుంటాడు. అలానే నేనూ రవి వెంట వెళ్తాను. చాలా సం॥రాల నుండి ఒకే కాలనీలో ఉండడం వలన వాళ్ళు మాకు మంచి ఫ్యామిలీ ఫ్రెండ్స్ అయ్యారు. ఈవినింగ్ టైం ఎప్పుడైనా నాకు బైబిల్ స్టడీ లేకపోతే మేమిద్దరం టెర్రస్ పైకి వెళ్ళి షేర్ షాట్, మోజ్ వంటి వీడియోస్ చేస్తాం. అవి కొన్ని ఫన్ కోసమైతే, మరికొన్ని సమాజానికి సందేశమిచ్చేవిగా ఉంటాయి. వీటి వల్ల కాలేజ్‌లో నేనూ రవి మరింత ఫేమస్ అయ్యాం. చదువులో కూడా ఏమాత్రం తగ్గం కాబట్టి మమ్మల్ని అందరూ గౌరవిస్తారు. ఈ లాక్‌డౌన్ పుణ్యమా అని ఆటలు, వీడియోలన్నీ బందయ్యాయి. చాలా సేపు ఫోన్‌లోనే మాట్లాడుకుంటాం.

లాస్ట్ ఇయర్ ఒక ఇ.సి.కి రవిని ఆహ్వానిస్తే, ఇలాంటివి నాకు నచ్చవు అని సున్నితంగా తిరస్కరించాడు. అప్పటి నుండి నేటికి పిలవడం లేదు నేను. ఈ లాక్‌డౌన్‌లో జూమ్ ద్వారా జరుగుతున్న ఇబియస్‌కు ఆహ్వానించాలని చాలా ఆరాటపడ్డా. పదే పదే పిలవడం వల్ల రవి నన్ను అపార్థం చేసుకుంటాడేమోనని పిలవలేదు. సందర్భానుసారంగా మా మాటల్లో దేవుని విషయాలువచ్చినా, ఏరోజూ నేను దేవున్ని పరిచయం చేయలేదు. రవికి దేవుని గురించిన విషయాలు చెప్పాలని ఉన్నా ఎప్పుడూ చెప్పలేదు. ఇంట్లోనే ఉండడం వల్ల చాలా బోరుగా ఉంది. మన ఫ్రెండ్స్ అందరూ క్రికెట్ ఆడడానికి

**“ దేవుని ఎరుగని జనులు మృత్యువు బారిన పడి రెండవ మరణానికి పాత్రులవుతున్నారు. దీనికి నేను, మేము బాధ్యులం ప్రభువా! మమ్మల్ని మన్నించి, వారందరి కోసం కన్నీరు కార్చి ప్రార్థించే భారం, బాధ్యత ఇవ్వు దేవా. ఒకరోజు మమ్మల్ని లెక్క అడిగే పరిస్థితి ఉందని జాగ్రత్త కలిగి జీవించడానికి సహాయం చెయ్యి ”**

వీధి చివరనున్న మైదానానికి వెళ్తున్నారు నువ్వు వస్తావా అన్నాడు. నాకు వెళ్ళాలనిపించింది. అమ్మ ఒప్పుకోలేదు. నేను రాలేను రా అన్నాను. రవి రోజు సాయంత్రం ఆటకి వెళ్లేవాడు. ఈ విషయాలన్నీ కాల్ చేసి చెప్పేవాడు. ఇలా రోజు వెళ్లడం నాకు ఫోన్ చేయడం అక్కడ జరిగిన సంగతులు షేర్ చేసుకోవడం, అన్ని విషయాలు రోజు అప్డేట్ చేయడంవల్ల నేను అందరితో కలిసి ఆడుతున్నట్టే ఫీల్ అయ్యేవాడిని.

రెండు రోజుల నుండి రవి నుండి కాల్ రాలేదు. చాలా సార్లు చేశాను. స్విచ్చాఫ్ అని మెసేజ్ వచ్చింది. ఆంటీ నెంబర్‌కి కాల్ చేస్తే కాస్త జ్వరంగా ఉంది పడుకున్నాడు అన్నారు. కొంచెం బాధనిపించింది. మరుసటి రోజు కాల్ చేస్తే బాగా జ్వరం ఉంది తగ్గడం లేదని ఆంటీ చెప్పారు. చాలా కంగారుగా అమ్మా నాన్నకు చెప్పాను. రవికి త్వరగా జ్వరం తగ్గాలని ముగ్గురం ప్రార్థన చేసాం. జ్వరం ఎంతకీ తగ్గకపోవడం, ఊపిరి తీసుకోవటం కష్టమనిపించి ఒక పేరున్న మంచి హాస్పిటల్‌కి వెళ్ళడం కోవిడ్ పాజిటివ్ అని చెప్పడం అన్నీ చాలా త్వరగానే జరిగాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పరిస్థితి కొంచెం క్రిటికల్ గానే ఉందని తెలిసింది. చాలా ఆలోచించాను రవి గురించి. తను రోజూ అందరితో కలిసి క్రికెట్ ఆడటం వలనా? లేదా మరేదైనా కారణం చేత ఈ వైరస్ అటాక్ అయ్యిందా? ఏది మూలం? ఎంతగానో ఆలోచించా. తను క్రికెట్‌కి వెళ్లకపోయి ఉంటే బాగుండేదేమో? ఎదుటి వారిలో కరోనా లక్షణాలు లేకపోయినా... ఎదుటి వాళ్ళ నుండి మనకు వైరస్ సోకడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఇది ఎవరి నుండి సోకినా బాధపడుతున్నది రవినే కదా! అమ్మా నాన్న కూడా చాలా బాధ పడ్డారు రవి గురించి.

రవికి ఏమైనా జరిగితే నేను తట్టుకోలేను. రవి అంటే నాకెంతో అభిమానం. రవికి ఏమీ అవ్వకూడదు. అంతా మంచే జరగాలి అనుకున్నాను మనసులో. ఇన్ని రోజులు ఇన్ని సంవత్సరాలు రవితో కలిసి తిరిగాను, కలిసి చదువుకున్నాను. ఏ రోజు యేసుక్రీస్తుని పరిచయం చేయలేకపోయాను. సువార్తను పంచుకోవడానికి దేవుడు ఎన్నో అవకాశాలు ఇచ్చాడు. ఏ రోజు రవి విషయంలో వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోలేకపోయాను. చెప్పలేనంత బాధ కలిగింది నాకు.

వారం రోజుల తర్వాత కాలనీ వాట్సాప్ గ్రూప్‌లో రవి నాన్నగారు రిలీజ్ చేసిన వీడియో... కాలనీ వారందరినీ కంటతడి పెట్టించింది. ఒకే కొడుకని ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న నా కుమారుడైన రవిని ఇంకెవ్వరూ ఎప్పుడూ చూడలేరని, వాడు తిరిగి రాని లోకానికి వెళ్ళాడని, ముక్కోటి దేవతలు ఎవరూ కాపాడలేకపోయారని, పొంచి ఉన్న మహమ్మారి నా కొడుకును మింగి వేసిందని విలపిస్తూ తల్లిదండ్రులుగా మేము కూడా చివరి చూపుకు నోచుకోలేక పోయామని, తాము కూడా ఐసోలేషన్‌లో ఉన్న సంగతిని... హాస్పిటల్ వారే మిగిలిన కార్యక్రమాలు పూర్తి చేశారనే విషయం నాకు గుండె పగిలేలా చేసింది. నా కుటుంబంలో జరిగిన విషయాలను బట్టి మీరంతా జాగ్రత్తగా ఉండి, మిమ్మల్ని మీ కుటుంబాన్ని కాపాడుకోవాలనే సదుద్దేశంతో ఈ వీడియో చేయాల్సి వచ్చిందని రవి నాన్న గారు చెప్తుంటే అమ్మ నాన్న కూడా ఏడ్చారు. రెండు రోజుల వరకు మా ఇంట్లో నిశ్శబ్దం. అమ్మానాన్నలు కూడా భోంచేసినట్టు లేదు. ఈ విషయం మా ఇంట్లోనే జరిగిందా అన్న ఫీలింగ్ కలిగింది మాకు. నేను చనిపోయి రవి బ్రతికుంటే బాగుండేదేమోనని కూడా అనిపించింది నాకు.

రవి ఒక్కడే కాదు, రవి లాంటి ఎందరో దేవుని తెలియని వారు ఈ కోవిడ్ బారిన పడి చనిపోయి నరకానికి వెళ్తున్నారు. తెలంగాణలోనే కాదు దేశం మొత్తం మీద దేవుని ఎరుగని జనులు మృత్యువు బారిన


పడి రెండవ మరణానికి పాత్రులవుతున్నారు. "దీనికి నేను, మేము బాధ్యులం ప్రభువా! మమ్మల్ని మన్నించి, వారందరి కోసం కన్నీరు కార్చి ప్రార్థించే భారం, బాధ్యత ఇవ్వు దేవా. ఒకరోజు మమ్మల్ని లెక్క అడిగే పరిస్థితి ఉందని జాగ్రత్త కలిగి జీవించడానికి సహాయం చెయ్యి" అని అమ్మ కన్నీరు కార్చి ప్రార్థిస్తూ ఉంటే, నా హృదయం బద్దలయింది. "నా పేరు పెట్టబడిన నా జనులు తమను తాము తగ్గించుకొని, ప్రార్థన చేసి, నన్ను వెదకి, తమ చెడుమార్గములు విడిచిన యెడల ఆకాశం నుండి నేను వారి ప్రార్థన విని, వారి పాపములను క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును" (2 దిన 7:14). ఈ వాక్యము ఎత్తి పట్టి నాన్న ప్రార్థన చేశారు. రవి తల్లిదండ్రుల ఆదరణ కోసం, ఆరోగ్యం కోసం ఇలా ఆత్మీయులను కోల్పోయి డిప్రెషన్‌కు గురైన అనేక కుటుంబాల కొరకు ప్రార్థన చేశాను. నా హృదయానికి దేవుడు సమాధానం ఇచ్చే వరకు ప్రార్థించాను. రవి కొరకు ఎంతగానో పశ్చాత్తాపపడి, నేను చేయలేని ఆయన పని గురించి ఎంతగానో విచారించాను, విలపించాను.

నా డైరీలో ఇలా రాసుకున్న...

*ఈ ప్రపంచంలో మనం బ్రతికేది ఒక్కసారే. నేను చేయదలచుకున్న ఏ మంచి పనైనా, ఏ మనిషి కోసమైనా, ఏ ఆత్మకోసం చేయాలనుకున్నా ఏ రకమైన సేవనైనా దేవుడు చెప్పినప్పుడే చేయాలి. దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. వాయిదా వేయకూడదు. ఎందుకంటే ఈ దారి వెంట మళ్ళీరాము. ఈ అవకాశం మళ్ళీ రాదు.*

నేనేమి చేశానన్నది కాదు
చెయ్యకుండా విడిచిపెట్టినదేమిటి?
నా జీవన మలిసంధ్యలో... నాలో
మంటపెట్టి మధన పెడుతున్నదిదే

ఆప్యాయంగా పలుకలేక పోయిన అనునయ వాక్యం
రాయడానికి నిర్లక్ష్యం చేసిన లేఖ...
పంపుదామని మర్చిపోయిన
పూల మంజరి...
ఎదుటి వాడి దారికి అడ్డంగా ఉన్న శిల
బలముండి దాన్ని తొలగించుకుంటే ఎలా?
కళ్ళెదుట నరకపు ఊబికి దిగబడుతున్న వారికి
గట్టు నుండి సాయం చేయకపోతే ఎలా?



హృదయ వేదనలో ఉన్నవారికి
ఓదార్పు గా ఒక్క మాట నేచెప్పలేదు
చేతనైయ్యుండి కూడా తీరిక లేదు

జీవితకాలం స్వల్పమే
నాలో నుంచి జాలి రానంటోంది
కాలం తన పని చేసుకుంటూ
తరలి పోతూవుంది


నేనేమి చేశానన్నది కాదు...
చెయ్యకుండా నే విడిచిపెట్టినదేమిటి?

– వి. శ్యామలా కృపారావు, ఎ.జి.జోన్.

# పుస్తక పరిచయం

లైబ్రరీ

1. బుక్ టైటిల్ : నిజమైన శిష్యత్వం
2. రచయిత : విలియం మెక్ డోనాల్డ్
3. పేజీలు : 183
4. పబ్లిషర్స్ : జి ఎస్ బుక్స్
5. వెల : 80/-




సైనికులు దేశభక్తి కోసం తమ ప్రాణాలు అర్పిస్తారు అని మనమందరం సమ్మతిస్తాం, కమ్యూనిస్టులు రాజకీయాల కోసం ప్రాణాలను పణంగా పెడతారు అని భావించటం పెద్ద వింతైన విషయం ఏమీ కాదు. అయితే క్రీస్తును అనుసరించేవారు ఎలా ఉండాలి అని తెలియజేస్తుంది ఈ పుస్తకం.

తమ జీవితాల్లో యేసుక్రీస్తు ప్రభువుకు ప్రథమ స్థానం ఇవ్వాలని ఆశిస్తున్న వారి కోసం దేవుడు వెతుకుతున్నాడు. నిజమైన శిష్యత్వం అనే ఈ పుస్తకంలో అనేక మంది మిషనరీ జీవితాలు మనకు కనబడతాయి. వారి జీవితాల ద్వారా వారు ప్రభువుకు ఏవిధంగా అర్పించుకున్నారో చాలా చక్కగా వ్రాయబడింది. వారి జీవితాలు ఎంతగానో ఆకట్టుకుంటాయి. అలాగే క్రైస్తవుని భవిష్యత్తు భూలోకంలో లేదు కానీ పరలోకంలో మాత్రమే ఉన్నదని మనకు తెలుసు. ఒక శిష్యుడు రెండు లోకాల కోసం జీవింప జాలడు. ఈ పుస్తకంలో 21 అధ్యాయాలు ఉన్నాయి. అయితే విశ్వాసమనే అధ్యాయానికి వచ్చినప్పుడు, "మానవ బలం ముగింపు నుండి విశ్వాసం ప్రారంభం అవుతుంది, గాలిలో ఎగురుటకు బదులు మనం భూమి మీద ప్రాకుతున్నాం, రాజులుగా ఉండుటకు బదులు బానిసలుగా బ్రతుకుతున్నాం" అని చెప్పబడింది. క్రైస్తవునికి గల పిలుపు అన్నిటికన్నా ఘనమైనది, దానిని కనుక మనం గుర్తిస్తే మన జీవితాలలో నూతన శిఖరాలను అధిరోహిస్తాము.

నిజ శిష్యుడిగా ఉండుట అంటే క్రీస్తుకు బానిసగా ఉండి ఆయన సేవ పరిపూర్ణ స్వాతంత్ర్యమని కనుగొనుట. అయితే చివరి అధ్యాయంలో మనమందరం విరువబడాలి అనేదే దేవుని కోరికని, విరిగి నలిగిన ప్రజలకు దేవుడు విలువనిస్తాడు అని చెప్పబడింది. "విరిగిన హృదయముగలవారికి యెహోవా ఆసన్నుడు, నలిగిన మనస్సుగలవారిని ఆయన రక్షించును" (కీర్తన 34:18).



"నేను దిరుగకుండా నన్ను కాపాడు;
నా నాగటి కొమ్ములు కన్నీటితో తుడిచి వున్నాయి;
కర్రులు తుప్పుపట్టి పాడైపోయాయి;
అయినా నా దేవా! నా దేవా! నేను దిరగకుండా నన్ను కాపాడు".

విలియమ్ మెక్‌డొనాల్డ్ గారు రచించిన 'నిజమైన శిష్యత్వం' అనే పుస్తకమును చదివినప్పుడు ఎంతగానో ప్రోత్సహించబడతాం. వీరు బైబిల్ మొత్తం మీద ఒక వ్యాఖ్యానం కూడా రాశారు. నిజమైన శిష్యులుగా ఉండగోరువారు, సంపూర్ణ విధేయతతో కూడిన జీవితం ద్వారా క్రీస్తు సారూప్యతను చూపే ఫలవంతమైన జీవితాన్ని జీవించాలని ఈ పుస్తకం మనలను ప్రభావితం చేస్తుంది. మీరు కూడా ఈ పుస్తకాన్ని చదివి ప్రభువు కొరకు ఇతరుల జీవితాలను ప్రభావితం చేయాలని ఆశిస్తున్నాను.

– సి. చిన్న నాగరాజు, స్టాఫ్ ఆన్ ప్రొబేషన్,
యు. ఇ. యస్. ఐ–టి. యస్ ఆఫీస్

మనం మనుష్యులం. కాల జీవులం. విశ్వాసులైనా, అవిశ్వాసులైనా మనం ఈ లోకంలో ఉన్నంత కాలం కాలానికి బందీలమే. అందుకే "మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము" అన్నాడు మోషే (కీర్త 90:12). తిరిగి అదే కీర్తనలో మోషే చెప్పిన మాట "మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధిక బలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే అది త్వరగా గతించును మేము ఎగిరిపోవుదుము" (వ.10).

"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది 1:1) అనే బైబిల్ ఆరంభ వచనం ఈ సృష్టి కాల చట్రంలో ఉందని చెబుతోంది. మరోపక్క దేవుడు సృష్టికర్తగా సృష్టి కాలాలకు అతీతుడు అని కూడా చెబుతుంది. మోషే మాటలు ఎంత నిజం కదా! "ప్రభువా, తరతరములనుండి మాకు నివాస స్థలము నీవే. పర్వతములు పుట్టకమునుపు భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు యుగయుగములు నీవే దేవుడవు" (కీర్త 90:1). ఈ సృష్టికి కాలానికి "అల్ఫాయు ఓమెగయు" అయిన ఆయన ఆద్యంతరహితుడు (ప్రక 1:8). కాలానికి కర్త, దాని అధిపతీ దేవుడే. "కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు" (అపొ.కా 1:7).

# సమయ పాలనలో సమతుల్యత

## ఇది ప్రభువు పద్ధతి

కాలానికి కర్త, దాని అధిపతి దేవుడే గనుక ఇక్కడ కనీసం రెండు విషయాలు అవగతమవుతున్నాయి. ఒకటి, సమయం మనకు దేవుడిచ్చిన వరం. దాని విలువ దాన్ని ఇచ్చిన వాణ్ణి బట్టి ఉంటుంది. సమయం దేవుడిచ్చిన వరమయితే అది నిజంగా విలువైనది, ప్రశస్తమైనది. రెండు, దేవుడిచ్చిన సమయానికి మనం దేవునికి లెక్క చెప్పాలి. అందువల్లనే మోషే 'మా దినములు లెక్కించుట (సంవత్సరాలు కాదు) మాకు నేర్పు' అని దేవుణ్ని ప్రాధేయపడ్డాడు. క్రైస్తవులమైన మనం కాలం పట్ల ఈ వాక్యానుసారమైన ఈ దృష్టిపథం అలవర్చుకున్నపుడు మనకు సమయం విలువ, దాన్ని ఎంత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో వెచ్చించాలో అర్థం అవుతుంది.



మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, కాలానికి అతీతుడూ, అధిపతి ఐన దేవుడు రెండు వేల సంవత్సరాల క్రితం (శరీరధారిగా వచ్చినపుడు) కాలం లోనికి అడుగుపెట్టి సమయాన్ని ఎలా పాటించాలో, పాలించాలో మనిషికి నేర్పించాడు. మన ప్రభువు శరీరధారిగా ఉన్న రోజుల్లో పరలోకమందున్న తన తండ్రికి, ఆయన తనకు అప్పగించిన పనికి, తన కుటుంబానికి,




శిష్యులకి, అవసరతలో ఉన్న ప్రజలకి సమయం ఇవ్వగలిగారు. ఆయన ఈ భూమ్మీద శరీరధారిగా జీవించింది కొద్ది కాలమే అయినా సమయపాలనలో మనందరికి ఒక నిఖార్సయిన మాదిరి ఉంచి వెళ్ళారు. ఒక పక్క తన వ్యక్తిగత ప్రార్థనా జీవితానికి, మరో పక్క తన కుటుంబానికి, ఇంకో పక్క తండ్రి తనకిచ్చిన పరిచర్యకు సమతుల్యంగా సమయమిచ్చి సమయ పాలనలో సమన్యాయం పాటించారు ఆయన.

ఈ 'సమయపాలనా మాదిరి' నే మనం ప్రభువు దగ్గర నేర్చుకోవాలి. కొందరనుకున్నట్టు ఆయన మొదట దేవునికి, తర్వాత కుటుంబానికి, తర్వాత వడ్రంగి పనికి (ఉద్యోగానికి), తర్వాత పరిచర్యకు సమయం ఇవ్వలేదు. ఆయన వాటి మధ్య అద్భుతమైన సమయానుకూలమైన సమతుల్యతను పాటించారు.

ఒక సందర్భంలో ఆయన కుటుంబానికంటే దేవునికి ప్రాధాన్యత నిచ్చి పన్నెండేళ్ళ ప్రాయంలో దేవాలయంలో యూదా పెద్దలతో, ప్రబోధకులతో చర్చకు దిగారు (లూకా 2:43-49). మరో సందర్భంలో ఆయన సిలువ మీద ఆ మహా దేవుని కార్యం జరిగిస్తూ కూడా తన తల్లి పట్ల తన బాధ్యతను అద్భుతంగా నిర్వహించారు (యోహాను 19:26-27).

పలు సందర్భాల్లో ప్రభువు విశ్రాంతి దినాన్న కొందరు రోగులను స్వస్థపరిచి (మత్తయి 12:9-13; లూకా 13:10-17; యోహాను 7:22-23; 5:1-15) దేవుని పరిశుద్ధ దినంలో అవసరతలో ఉన్న మనుష్యులకు సమయం ఇవ్వడం చూస్తాం.

యేసు తన తండ్రి చిత్తాన్ని నెరవేర్చే క్రమంలో సమరయ స్త్రీతో, సమరయులతో మాట్లాడుతున్నపుడు తన వ్యక్తిగత భౌతిక అవసరాలను సైతం కాదనుకున్నారు (యోహాను 4:30-34). తన 'తండ్రి చిత్తాన్ని నెరవేర్చడమే తన ఆహారం' అని ఆయన శిష్యులతో చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

ఒక సందర్భంలో దేవుని రాజ్యం గురించి ప్రకటిస్తూ యెరికో ద్వారా యెరూషలేముకు వెళ్తున్నపుడు జన సందోహం తన మీద పడుతున్నా జక్కయ్య కోసం ఆగి అతని ఇంట బస చేశారాయన. ఇది ఆయన దైనందిన ప్రణాళికలో లేదు. అయినా జక్కయ్యకు సమయమిచ్చారు యేసు.

మరో సన్నివేశంలో ఆయన కపెర్నహూంలోని ఒక శతాధిపతి దాసుడ్ని స్వస్థపరచి నాయీను అనే ఊరికి వెళ్తుండగా ఆ ఊరి గవిని దగ్గరే ఒక యువకుని అంతిమ యాత్ర కనిపించింది. చనిపోయిన వాని తల్లి ఒక విధవ. ఇక్కడ యేసుని ఎవ్వరూ సాయం అడగలేదు. అయినా స్వచ్ఛందంగా ఆ పాడె దగ్గరకు వెళ్లి చచ్చిన ఆ యువకుడ్ని సజీవుడ్ని చేశాడాయన (లూకా 7:11-15). ఇది కూడా ఆయన షెడ్యూల్లో లేదు. నిజానికి ప్రభువు సమరయలోకి వెళ్ళడం కూడా ఆయన దైనందిన ప్రణాళికలో లేదు (యోహాను 4:1-4).

యూదుల అధికారి నికోదేముకు ఆయన రాత్రి పూట సమయం ఇచ్చారు (యోహాను 3.1-2). ఆయన పెందలకడనే తండ్రి సన్నిధికి వెళ్లి ప్రార్థించే వారు (మార్కు 1:35). ఆయన పెందలకడనే పరిచర్యలో నిమగ్నమయ్యే వారు (లూకా 21:38).

కానా వివాహంలో ఆయన "తన సమయమింకా రాలేదని" తన తల్లికి చెప్పి ఆ తర్వాత తల్లి చెప్పిన పనిని నెరవేర్చడం చూస్తాం (యోహాను 2:1-10). ఈ సన్నివేశంలో ఆయన సమయపాలన చూస్తే ఆశ్చర్యమేస్తుంది.

బేతనియలో లాజరు రోగంతో బాధపడుతున్నాడని తెలిసి కూడా దేవుని మహిమార్థం ప్రభువు అక్కడకు వెళ్ళడం ఆలస్యం చేశారాయన (యోహాను 11:6,14). ఇక్కడ కూడా ఆయన తన తండ్రి సమయాన్ని పాటించారు.

యేసు మూడున్నర సంవత్సరాలే పరిచర్య చేసినా సుదీర్ఘ కాలం నిలిచి ఉండే సేవ చేశారు. ఆయన శిష్యులు భూదిగంతాల వరకూ సువార్త మోసుకెళ్ళారు. భూలోకాన్ని తలక్రిందులు చేశారు. ఆయన గేత్సేమనే తోటలో ప్రార్థిస్తూ తండ్రీ, "చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమ పరచితిని" (యోహాను 17:4) అన్నారు. ఆయన 'అనతికాలం' లో 'నాణ్యమైన' సేవ చేశారన్నమాట.

మన ప్రభువు నరావతార జీవితంలో ఇన్ని సందర్భాలు చూశాక మనం సమయ పాలన గురించి కొన్ని పాఠాలు నేర్చుకోవాలి.

1. ప్రభువైన యేసు తాను ఈ భూమ్మీద శరీరధారిగా నివసించే కాలం తక్కువని (ముప్పై మూడున్నర సంవత్సరాలు) ఎరిగి సమయాన్ని విలువైనదిగా ఎంచారు. మన జీవితాలు కూడా ఈ లోకంలో తాత్కాలికమని ఎరిగి దేవుడిచ్చిన సమయాన్ని అమూల్యంగా ఎంచుతూ, జవాబుదారీతనంతో దాన్ని సద్వినియోగం చేసుకోవాలి (ఎఫెసీ 5:15-16).

2. ఆయన తాను ఈ భూమ్మీద శరీరధారిగా ఉన్నంత కాలం తన తండ్రి తనకు అప్పగించిన పని గురించిన స్పృహతో ఉన్నారు (లూకా 2:49; యోహాను 4:34; 17:4). ఈ భూమ్మీద దేవుడు మనకు అప్పగించిన పనిని (అంటే మన జీవన పరమార్థాన్ని) తెలుసుకొని ఆ ఎరుకలోనే మన ప్రాధాన్యతలను ఏర్పరచుకుని తదనుగుణంగా సమయాన్ని వెచ్చించాలి. నిజానికి మన జీవన పరమార్థమే (ఈ భూమ్మీద చేయడానికి దేవుడు మనకు అప్పగించిన పని) మన ప్రాధాన్యతలను నిర్దేశిస్తుంది.

3. ఆయన తన పరలోక తండ్రితో సమయం గడపడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు (మార్కు 1:35; లూకా 22:39-46). మన ప్రభువులానే మనం కూడా దినంలో మొదటి సమయాన్ని దేవునికిస్తూ ఆ దినానికి కావల్సిన దేవుని మార్గదర్శకాలను తెలుసుకుంటూ ఉండాలి. మన క్వయట్ టైమ్ (దేవునితో గడిపే సమయం) అంతటితో ఆగిపోకూడదు. అది దినంలో మిగిలిన సమయాన్ని, అన్ని విషయాల్ని ప్రభావితం చేయాలి.

4. ఆయన ఒక పక్క తన తండ్రికి, ఆయన అప్పగించిన పనికి అధిక ప్రాధాన్యత ఇస్తూనే మరో పక్క మనుషులకు సమయం కేటాయిస్తూ అవసరంలో ఉన్న వారిని ఆదుకున్నారు. మనం మన ప్రాధాన్యతల ప్రకారం సమయాన్ని విభజించుకుని దేని సమయాన్ని దానికిస్తూ ఉండాలి. కానీ అదే సమయంలో ప్రభువులా అవసరతలో ఉన్న వారికి మన షెడ్యూల్లో సమయం (చోటు) ఇవ్వడానికి ఎల్లపుడూ సిద్ధంగా ఉండాలి. వారు మన జీవిత భాగస్వామి కావచ్చు, ఇరుగుపొరుగు కావచ్చు, మన సహోద్యోగి కావచ్చు లేక మన సహవాసంలో ఒక గ్రాడ్యుయేట్ (లేక) స్టూడెంట్ కావచ్చు. వారి అవసరాన్ని బట్టి సమయం ఇవ్వడానికి మనం ఎల్లప్పుడూ ప్రభువులా సిద్ధంగా ఉండాలి.

5. ఆయన తన కుటుంబం పట్ల తన బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చారు. బహిరంగ పరిచర్యకు రాక మునుపు ముప్పై సంవత్సరాలు ఆయన కుటుంబంతోనే గడిపారు. ప్రభువులానే మనం కూడా మన కుటుంబ సభ్యులకు (ముఖ్యంగా జీవిత భాగస్వామికి, పిల్లలకు, వృద్ధ తల్లిదండ్రులకు) తగినంత నాణ్యమైన సమయం ఇవ్వడం నేర్చుకోవాలి (1 తిమో 5:8).

6. అదే సమయంలో, ఆయన తాను ఎందుకు ఈ భూమ్మీదకి వచ్చాడో ఆ పనికి (పరిచర్యకి) పూర్తి న్యాయం చేశారు (యోహాను 17:4). మనం కూడా మన జీవితాంతంలో దేవుని ముఖం చూసి "ప్రభూ, నీవు నాకప్పగించిన పరిచర్యను పరిపూర్తిగా నెరవేర్చాను" అని చెప్పేటంత నాణ్యమైన పరిచర్య చేయాలి. ప్రభువు దగ్గర సమయ పాలనా సూత్రం మనం నేర్చుకోకపోతే ఆయనలా నాణ్యమైన పరిచర్య చేయడం కూడా నేర్చుకోలేం.


7. ఆయన తన తండ్రి చిత్తాన్ని జరిగించడమే కాదు. దాన్ని సమయోచితంగా జరిగించారు. మనమూ సమయాన్ని దేవుని ఉద్దేశాలకు అనుగుణంగా, దేవుని చిత్తాన్ని సమయోచితంగా జరిగించడం నేర్చుకోవాలి. అంటే ఆయన ఆత్మ నడిపింపు క్రింద, ఆయన జ్ఞానంతో సమయోచితంగా సమయాన్ని ఆయా విషయాలకు వెచ్చించే ఆత్మ సున్నితత్వం మనం అలవర్చుకోవాలి.



8. ఆయన కొన్ని సందర్భాల్లో అవతలి వారి అవసరాన్ని బట్టి తన దైనందిన ప్రణాళికను, ప్రాధాన్యతలను మార్చుకోవడానికి సిద్ధపడ్డారు. సమయ విభజనకు ప్రాధాన్యతలను నిర్దేశించుకోవడం ఎంత అవసరమో, ఆ ప్రాధాన్యతలను అవసరాన్ని బట్టి మార్చుకోవడం కూడా మనం నేర్చుకోవాలి. ప్రాధాన్యతలు ఎప్పుడూ నిర్దిష్టంగా ఉండవు. అవి కాలానుగుణంగా మారుతుంటాయి. ఉదా॥ మీరు క్వయిట్ టైం చేసుకుంటున్నప్పుడే పక్కింటి వారికి గుండె నొప్పి రావచ్చు. అప్పుడు మీరు వెంటనే వారిని హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళాల్సి రావచ్చు. లేక మీ ఆఫీసులో చేతి నిండా పని ఉన్న సమయంలోనే మీ జీవిత భాగస్వామికి మీ అవసరం రావచ్చు. లేక పరిచర్యలో ఒక విద్యార్థికి మీ కౌన్సిలింగ్ అత్యవసరం కావచ్చు. అంచేత నిర్దిష్ట ప్రాధాన్యతలను ఒక పక్క నిర్దేశించుకుంటూనే మరోపక్క ఆత్మ జ్ఞానంతో ఆ ప్రాధాన్యతలను సడలించుకోవడానికి మనం ఎల్లపుడూ సిద్ధంగా ఉండాలి.

9. ఆయన అనతి కాలంలో (మూడున్నర సంవత్సరాల్లో) 2000 సంవత్సరాలు పైగా నిలిచి ఉండే పరిచర్య చేశారు. మరోవిధంగా చూస్తే ఆయన సమయాన్ని వెచ్చించ లేదు, పన్నెండు మంది శిష్యులలో దాన్ని పెట్టుబడిగా పెట్టారు. మనం కూడా మన అమూల్యమైన సమయాన్ని మన పిల్లల జీవితాల్లో, పరిచర్యలోని విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ జీవితాల్లో పెట్టుబడిగా పెట్టాలి. అప్పుడే భావి తరాలకు మనం విలువైనది ఏదైనా మిగల్చగలం.

10. ఆయన తన తండ్రికి (దేవునికి), కుటుంబానికి, వృత్తికి (వడ్రంగి పనికి), పరిచర్యకు, ప్రజలకు సముచితంగా సమయాన్నిచ్చి సమయపాలనలో సమతుల్యతను పాటించారు. ఈ భూమ్మీద శరీరధారిగా ఉన్న రోజుల్లో మన ప్రభువుకున్న ఇరవై నాలుగ్గంటలే మనకూ ఉన్నాయి. అయితే ఆయనలాగా మనం సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే దేవునికి, కుటుంబానికి, వృత్తికి, పరిచర్యకు సమతుల్యతలో సమయాన్నిచ్చి చక్కటి సమయపాలన పాటించగలం. మన విశ్వాసానికి కర్త, దానిని కొనసాగించే వాడైన మన ప్రభువు (హెబ్రీ 12:2) మనకు అన్ని విషయాల్లో మాదిరి కనుక మనం సమయపాలనలో కూడా ఆయన్ని అనుసరించాలి.




దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి (ఎఫెసీ 5:15–17) అని అపొస్తలుడైన పౌలు ఎఫెసీ సంఘస్థులకు ప్రభోదించాడు. ఇక్కడ ఆయన ప్రధానంగా ఐదు విషయాలు ప్రభోదిస్తున్నట్టు తెలుస్తోంది.

1. దినములు చెడ్డవి గనుక అవి మన అమూల్యమైన సమయాన్ని కబళించ గలవు. ఇప్పుడూ అలాంటి దినాల్లోనే జీవిస్తున్నాం. ప్రస్తుతం ఇంట్లో కూర్చున్నా సరే మనం జాగ్రత్త పడకపోతే ఒక టెలివిజన్, ఒక సెల్ ఫోన్ లేక సోషల్ మీడియా వల్ల మన దైనందిన సమయంలో గంటలు గంటలు ఇట్టే ఎగిరిపోగలవు.

2. సమయాన్ని అమూల్యంగా ఎంచాలి, దాన్ని జార విడుచుకోకూడదు. ప్రతి దినం, ప్రతి క్షణం విలువైనది.

3. చేజిక్కించుకున్న సమయాన్ని విలువైన విషయాలకు కేటాయించి సద్వినియోగపరచుకోవాలి.

4. సమయపాలనలో దేవుని జ్ఞానం కోరాలి.

5. సమయపాలన కోసం ప్రభువు చిత్తాన్ని గ్రహించాలి. అంటే మన సమయపాలనలో క్వయట్ టైమ్‌కి ప్రాధాన్యత ఇవ్వడమే కాక క్వయట్ టైమ్ లో పొందిన జ్ఞానం, తెలుసుకున్న దేవుని చిత్తం మన సమయపాలనలో ఉపయోగపడాలి అని అర్థం. సమయపాలనలో ప్రభువును స్ఫూర్తిగా, మాదిరిగా తీసుకున్న వారు సమయాన్ని సమతుల్యతలో పాటించడమే గాక, పౌలు చెప్పినట్లు దైవ జ్ఞానంతో, దైవ చిత్తానుసారంగా సమయాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

**– జె. రాజ్, వర్ధిని,** సంగారెడ్డి

❋❋❋❋❋❋❋



ప్రశ్న-జవాబు

# ఎందుకు ?

## దేవుడు చెడును, సమస్యలను మరియు మరణాలను ఎందుకు అనుమతిస్తాడు

దేవుడు సృష్టిని చేసినప్పుడు తాను చేసినది యావత్తును మంచిదిగా నుండెను (ఆది 1:31). దేని కాలమందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించినాడు (ప్రసంగి 3:11). ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న అనేక చెడు సంభవాలను గూర్చి ఆలోచించినప్పుడు, ఎందుకు ఇలా జరుగుతున్నాయి? దేవుడు ఏమి చేస్తున్నాడు? దేవుని ప్రమేయమేమిటి? అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. మనం తెలుసుకోవాల్సిన ఒక ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే "సాతాను నుండి కలిగే ప్రతి చెడు కూడా దేవుడు అనుమతించేదే" (ఉదా:యోబు జీవితం).

### 1. దేవుడు ఎందుకు కష్టాలను అనుమతిస్తాడు?

ప్రజల పాపాల్ని బట్టి.

సమాజంలో ప్రజలు హద్దులు మీరి పాపం చేసి, దేవుని ఉగ్రతకు కారణమైనప్పుడు దేవుడు వారి మీదికి జలప్రళయాన్ని, అగ్ని గంధకాన్ని అనుమతించాడు (ఆది 6:6; 19:4-24).

### 2. ప్రజలు ఎందుకు దేవునికి విరోధంగా పాపం చేశారు? దేవుడు వారిని ఎందుకు నియంత్రించలేదు?

మనిషి స్వచిత్తం కారణంగా.

దేవుడు పాపం చేసే అవకాశం లేకుండా మనిషికి స్వచిత్తం లేకుండా చేసి ఉంటే పాపం చేసే అవకాశం ఉండదు కదా?

దేవుడు మానవుని చేసినప్పుడు తన పోలికలో తన స్వరూపమందు సృజించాడు (ఆది 1:26). దేవుడు తన లక్షణమైన స్వచిత్తమును కూడా మనిషికి ఇచ్చాడు. తద్వారా మనిషి మంచి చెడులను వివేచించే గొప్ప లక్షణాన్ని పొందాడు. అలా కాకుండా మనిషిని తన అదుపులో ఉంచుకోవడం చేస్తే, తన పోలిక తన స్వరూపం మనిషికి పూర్తిగా ఇవ్వబడేది కాదు. ప్రతి సందర్భంలో కూడా దేవుని చేత అదుపు చేయబడే వాడు.

అయితే దేవుడిచ్చిన స్వచిత్తాన్ని మనిషి దుర్వినియోగం చేస్తూ ఎప్పటికప్పుడు పాపం చేస్తున్నాడు. ఫలితంగా, దేవుడు మనిషిని సరి చేయటానికి చెడు సంగతులను అనుమతిస్తున్నాడు. నిజానికి దేవుడు చాలా మంచివాడు. "యెహోవా అందరికి ఉపకారి ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి" (కీర్తన 145:9).

### 3. దేవుడు ఎందుకు రాజులకు మరియు పాలకులకు చెడు సంగతులను అనుమతిస్తాడు?

ఆయన సార్వభౌమాధికారాన్ని తెలియచేయడానికి.

ఫరో అన్నాడు- "నైలు నది నాది, నేనే దీని కలుగ జేసితిని."

దేవుడు అంటున్నాడు- "నేను నీకును నీ నదికిని విరోధినైతిని... కూషు సరిహద్దు వరకు బొత్తిగా

పాడుచేసి ఎడారిగా ఉంచెదను" (యెహె 29 3:10). నెబుకద్నేజరు అన్నాడు– "బబులోనను ఈ మహా విషయాల పట్టణం నా బలాధికారము నా ప్రభావ ఘనత." దేవుడు అంటున్నాడు– "నీ రాజ్యం నీ యొద్ద నుండి తొలగిపోయెను, పశువుల వలె గడ్డి మేసెదవు" (దాని 4:30). సర్వోనతుడగు దేవుని కంటే పాలకులు, రాజులు తమను హెచ్చించుకున్నప్పుడు దేవుడు ఇటువంటి విషయాలను అనుమతిస్తాడు.

**4. దేవుడు ఎందుకు తన ప్రజలకు చెడు సంగతులను అనుమతిస్తాడు?**

వారిని సరిదిద్దటానికి.

ఇశ్రాయేలు ప్రజలు పాపం చేసినప్పుడు తన సొంత వారైనప్పటికీ అనేక సందర్భాల్లో వారికి చెడ్డ పరిస్థితులను అనుమతించినట్లు మనం వాక్యంలో చూస్తాం. దేవుడు అలాంటి విషయాలను వారిని సరిదిద్దటానికి అనుమతించాడు. వారు పశ్చాత్తాప పడినప్పుడు దేవుడు వారిని క్షమించాడు, ఆశీర్వదించాడు. ఒకరు ఇలా అన్నారు "మన దేవుడు సరిదిద్దడానికి కట్టుబడి ఉన్నాడు."

**5. దేవుడు ఎందుకు ఆర్థిక ఇబ్బందులను అనుమతిస్తాడు?**

నేర్చుకోవడానికి మరియు శిక్షణ ఇవ్వడానికి.

ఈ సమస్య ఏదో ఒక సమయంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటారు. ఈ సమస్యను అధిగమించడానికి దేవుడు అనేక రకాలుగా సహాయం చేస్తాడు. చాలా వరకు ఈ సమస్య వ్యక్తిగతం అయినప్పటికీ విభిన్నంగా ఉంటుంది కనుక అనేక మంది ఈ అనుభవం ద్వారా తర్ఫీదు చేయబడడానికి, నేర్చుకోవడానికి దేవుడు అనుమతిస్తాడు.

**6. ఆరోగ్య సమస్యలతో బాధపడటానికి దేవుడు ఎందుకు అనుమతిస్తాడు?**

కొన్ని విషయాలు నేర్పడానికి.

ఇది కూడా వ్యక్తిగతమైనది. దేవుడు కొన్నిసార్లు మనకు కొన్ని విషయాలు నేర్పించడానికి కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో అనారోగ్యము అనుమతిస్తాడు. దేవుడు తాను స్వస్థపరిచేవాడినని నయమానుకు నేర్పించాడు. మనం నేర్చుకున్న విషయాలు ఇతరులకు ఆశీర్వాదకరంగా చేస్తాడు.

**7. దేవుడు ప్రమాదాలు, ఆకస్మిక మరణాలను ఎందుకు అనుమతిస్తాడు?**

ఇది దేవుని సార్వభౌమ సంకల్పం/అధికారం.

కొన్ని సార్లు మన ముందు జరిగే కొన్ని ప్రమాదాలు, ఆకస్మిక మరణాలు దేవుడు ఎందుకు అనుమతించాడో మనకు అర్థం కాదు. అది దేవుని సార్వభౌమాధికారం లో జరుగుతాయి. మానవ మేధస్సుకు అర్థం కాదు. "మరణం ఆయన వశం" (కీర్తన 68:20).

**8. దేవుడు మంచి వ్యక్తులకు చెడు విషయాలను, చెడ్డవారికి మంచి విషయాలను ఎందుకు అనుమతిస్తాడు?**

ఇదే ప్రశ్న ఒకసారి ఆసాపుకు కలిగినప్పుడు ఆయన దేవుని సన్నిధికి వెళ్లి ధ్యానించాడు (కీర్తన 73:17). జీవితంలో మనిషి ఎదుర్కొనే మంచిచెడులు తాత్కాలికమని, అంతిమంగా ఆయన మహిమలో చేర్చబడడం ముఖ్యమని గ్రహిస్తాడు (24వ). మన తార్కికంతో దేవుడు అనుమతించే కొన్ని విషయాలు అర్థం కాకపోవచ్చు. కానీ ఆయన అనుమతించే ఏ పరిస్థితినైనా మన మేలు కొరకు, ఇతరుల ఆశీర్వాదం కొరకే (ఉదా: యోసేపు జీవితం). అంతిమంగా ఆయన మహిమ కొరకు అనుమతిస్తాడు అనేది మన ఒప్పుదల అయ్యి ఉండాలి. ఎందుకంటే, "మీ తలవెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నవి" (మత్తయి 10:30) అని చెప్పబడింది.

– ఆనంద్

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦



# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

"What a friend we have in Jesus ... Can we find a friend so faithful? Who will all our sorrows share?"

ప్రియమైన యు.ఇ.యస్.ఐ-టి.యస్ సభ్యులకు, ప్రభు క్రీస్తు నామములో శుభములు.

కోవిడ్-19 మహమ్మారి నుండి గొప్ప దేవుడు మనలందరిని కాపాడుతున్న విధానమును బట్టి ఆయనను ఎంతగానో స్తుతిస్తున్నాను.

ఈ మధ్య కాలములో వింటున్న వార్తా ఏమిటంటే చాలా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అన్నీ వసతులున్న ఖరీదయిన గదులను వీవీఐపీలు ముందుగానే బుక్ చేసుకొని దానికి కోట్ల రూపాయలు కడుతున్నారంట! ఎంత డబ్బు ఖర్చుయినా పరవాలేదు ముందు బ్రతికి ఉంటే తరవాత డబ్బు సంపాదించుకోవచ్చులే అని!! మరి కొంత మంది వీవీఐపీలు అజ్ఞాతములోకి వెళ్లిపోతున్నారంట! ప్రాణము కాపాడుకోవడానికి ఎంత కష్టపడుతున్నారో చూడవచ్చు. అదేవిధముగా కోవిడ్-19 పాజిటివ్ వచ్చిందంటే, కుటింబికులు, సొంతవారు కూడా రోడ్డుమీదే వదిలేసి పోతున్నారు. ఇక్కడకూడా తన ప్రాణము పోకుండా చూసుకోవాలని ఆరాటము!!! కానీ మనకున్న మంచి స్నేహితుడు తన ప్రాణమును కూడా లెక్క చేయకుండా (యోహాను 15:13) మనకొరకు తనను తానూ అర్పించుకొని మనలను పాపమునుండి స్వతంత్రులుగా చేయడమే కాకుండా దినదినము మన ఆయుష్షుని పెంచుతూ తన కంటికి రెప్పలాగా కాపాడుతున్న యేసయ్య మన పక్షమున ఉండగా దేనికి మనము భయపడవలసిన అవసరం లేదని గుర్తుచేసుకుంటూ ధైర్యముగా ముందుకు సాగుదాం. మనకు అప్పగింపబడిన ఈ శ్రేష్ఠమైన విద్యార్థి పరిచర్య గురించి ప్రార్థిద్దాం, ఈ మహమ్మారి దినములలో కూడా నమ్మకముగా పనిచేద్దాం. మనకున్నదాంట్లో నుండే పరిచర్యకు ఇస్తూ, అవసరంలో ఉన్న విద్యార్థులకు సహాయపడుతూ, కృంగిపోతున్న వారిని ఓదార్చుతూ మన నిరీక్షణను కొనసాగిద్దాం.

**ప్రశ్న:** స్టడీ సెంటర్‌లో మిగిలి ఉన్న ముఖ్యమైన నిర్మాణ పనులు ఏమిటి, ఎప్పుడు మొదలు కావచ్చు?

**జవాబు:** మొదటగా ఫ్లోరింగ్ చేయాలి. కలర్స్, ఇంటర్నల్ వర్క్స్ ఉన్నాయి, కనీసము 10 లక్షలు ఉంటే పనులు మొదలు పెట్టవచ్చును కనుక ప్రార్థించండి.

### స్తుతించండి:

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. కోవిడ్-19 మహమ్మారి సోకిన మన సభ్యులను అనేకమందిని దేవుడు స్వస్థపరిచినందున

### ప్రార్థించండి:

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు
2. ఆగస్టు 27-29 వరకు జరగబోయే UESI - TS AGMR మరియు Council గురించి
3. కోవిడ్-19 వైరస్ తొందరగా కట్టడి చేయబడులాగున
4. స్టడీ సెంటర్ 2వ మరియు 3వ దశ నిర్మాణ పనులు తగిన సమయములో మొదలు పెట్టులాగున

ఇట్లు

క్రీస్తులో మీ సహోదరుడు

D. Anil Kumar

డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Jul-20 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 6,05,467.00 | Field Staff Salaries | 4,34,064.28 |
| Staff Support | 99,000.00 | Office Staff Salaries | 80,693.43 |
| UESI | 1,87,600.00 | Office Rent | 11,500.00 |
| | | Repairs & Maintenance | 9,739.82 |
| | | UESI | 2,12,600.00 |
| | | NEGF | 3,000.00 |
| | | SWF | 1,40,469.47 |
| **Total** | **8,92,067.00** | **Total** | **8,92,067.00** |

# ట్రైకాన్-20 థీమ్ సాంగ్

పల్లవి: ఐక్యతను పెంచుదాం
అనురాగం పంచుదాం ॥ 2 ॥
అందరము ప్రభు ప్రార్థనలో సాగుదాం ॥ 2 ॥

అ॥ప॥: మండే దివిటీల మవుదాం - సత్య సాక్షులమవుదాం
విద్యార్థి లోకాన్నీ - నడిపించే సారధులమవుదాం
॥ 2 ॥

1. దేవునిలో ఐక్యత - మనలో నిలవాలి
శిష్యుల ఐక్యత - మనకు మాదిరిగా ॥ 2 ॥
అందరము మనమందరము కలిసి - ఆత్మలో పని చేయాలి ॥ 2 ॥
మన ప్రభురాజ్య నిర్మాణంలో - అలుపెరుగక సాగాలి ॥ 2 ॥
॥ మండే ॥

2. కల్వరి ప్రేమను - మదిలో మరువక
చూపించే ప్రతివాడు - దేవునిలో ఉన్నాడు ॥ 2 ॥
క్రియలలో ప్రేమను - కనుపరిచే యేసయ్యా ॥ 2 ॥
ఆ ప్రేమకు మాదిరిగా - ఉండాలి మనమంతా ॥ 2 ॥
॥ మండే ॥

3. నెహెమ్యా ప్రార్థన - రాజును కదిలించెను
ఏలియా ప్రార్థన - రాజులను వణికించెను ॥ 2 ॥
ప్రభు చేసిన ప్రార్థన - వాక్యంలో నిలవాలని ॥ 2 ॥
మన పితరుల ప్రార్థన - మనలను నిలబెట్టాలని ॥ 2 ॥
॥ మండే ॥

- కదురు ఆడమ్ కుమార్, కోదాడ

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.